# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | సోమవారం | 27-01-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 344 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### పేదలకు గృహనిర్మాణ శాఖ మంత్రి గుడ్ న్యూస్

ఆంధ్రప్రదేశ్‌లో పేద ప్రజలకు గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలో రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున స్థలాలు అందజేస్తామని తెలిపారు. నిన్న ఆయన విజయవాడలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో 1.14 లక్షల గృహ నిర్మాణాలు పూర్తి అయ్యాయని చెప్పారు. ఫిబ్రవరి 1న పశ్చిమ గోదావరి జిల్లా తణుకు నియోజకవర్గం..

### పద్మ అవార్డులకు వీరంతా అర్హులు

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం వివిధ రంగాల్లోని ప్రముఖులకు పద్మ అవార్డులను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ అవార్డులకు ఎంపికైన వారికి ప్రముఖ సినీనటుడు, మెగాస్టార్ చిరంజీవి అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.

## హుస్సేన్ సాగర్ లో అగ్నిప్రమాదం

- భారత మాతకు మహా హారతి కార్యక్రమంలో అపశ్రుతి
- బాణసంచా పేలడంతో పడవలకు మంటలు,ముగ్గురికి గాయాలు



హైదరాబాద్,జనవరి26,(నిజం చెపుతాం) హైదరాబాదులోని హుస్సేన్ సాగర్ లో అగ్నిప్రమాదం సంభవించింది. బాణసంచా పేలడంతో రెండు పడవల్లో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. నలుగురు సురక్షితంగా బయటపడ్డారు. ఇవాళ రిపబ్లిక్ డే సందర్భంగా భారత మాతకు మహా హారతి పేరిట హుస్సేన్ సాగర్ లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఇతర ప్రముఖులు కూడా హాజరయ్యారు.

# వర్సిటీలపై కేంద్రం పెత్తనాన్ని చూస్తూ ఊరుకోం

### హైదరాబాదులో అంబేద్కర్ ఓపెన్ వర్సిటీని సందర్శించిన రేవంత్ రెడ్డి

- హైదరాబాదులో అంబేద్కర్ ఓపెన్ వర్సిటీని సందర్శించిన రేవంత్ రెడ్డి
- 32 ఏళ్ల తర్వాత ఓ సీఎం వర్సిటీని సందర్శించడం ఇదే ప్రథమం
- కేంద్రంపై మండిపడిన సీఎం రేవంత్ రెడ్డి
- హైదరాబాదులోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ క్యాంపస్ లో ఏర్పాటు
- “కేంద్రం, రాష్ట్రాల అధికారాల విషయంలో రాజ్యాంగంలో స్పష్టం
- ఆ ప్రతిపాదనను తక్షణం ఉపసంహరించుకోవాలి

2

హైదరాబాద్,జనవరి26,(నిజం చెపుతాం) రాష్ట్రాల పరిధిలో ఉండే విశ్వవిద్యాలయాలపై పెత్తనం చెలాయించాలని కేంద్రం చేస్తున్న ప్రయత్నాలను చూస్తు ఊరుకోబోమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులతో మాట్లాడాలని భావిస్తున్నట్టు చెప్పారు.32 ఏళ్ల తర్వాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన మొదటి ముఖ్యమంత్రిగా రేవంత్ ఘనత అందుకున్నారు. ఇవాళ హైదరాబాదులోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ క్యాంపస్ లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఆవిష్కరించడంతో పాటు కొత్తగా నిర్మించనున్న మూడు భవనాలకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, యూజీసీ ముసుగులో వర్సిటీలను తమ ఆధీనంలోకి తీసుకోవాలని కేంద్రం చేస్తున్న ప్రయత్నాలను వివరిస్తూ తీవ్ర నిరసనను వ్యక్తం చేశారు.



## హైదరాబాదులో ఎట్ హోమ్ కార్యక్రమం...

- రిపబ్లిక్ డే సందర్భంగా తెలంగాణ రాజ్ భవన్ లో ఎట్ హోమ్
- గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆధ్వర్యంలో తేనీటి విందు
- పద్మశ్రీ పురస్కారానికి ఎంపికైన మంద కృష్ణకు సన్మానం

హైదరాబాద్,జనవరి26,(నిజం చెపుతాం) ఇవాళ రిపబ్లిక్ డే సందర్భంగా హైదరాబాదులోని రాజ్ భవన్ లో ఎట్ హోమ్ కార్యక్రమం నిర్వహించారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎట్ హోమ్ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, హైకోర్టు సీజే జస్టిస్ సుజయ్ పాల్, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. ఎట్ హోమ్ కార్యక్రమం సందర్భంగా... ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగను సన్మానించారు. మంద కృష్ణకు కేంద్రం పద్మశ్రీ అవార్డు ప్రకటించడం పట్ల ఆయనను అభినందించారు.



## ఏటికొప్పాక బొమ్మలతో ఏపీ శకటం...

### కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం: పవన్ కల్యాణ్

న్యూఢిల్లీ,జనవరి26,(నిజం చెపుతాం) ఢిల్లీలో నిర్వహించిన రిపబ్లిక్ డే వేడుకల్లో ఏటికొప్పాక బొమ్మలతో కూడిన ఏపీ శకటాన్ని ప్రదర్శించడం పట్ల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. దేశ రాజధాని ఢిల్లీలోని కర్తవ్య పథ్ లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



జాతీయ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఏపీకి సంబంధించి ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ఏటికొప్పాక లక్క బొమ్మలను ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన శకటం ప్రదర్శించడం రాష్ట్రం గర్వించదగిన అంశం అని పేర్కొన్నారు.

## విపక్ష నేతగా బాధ్యత నిర్వరించనప్పుడు ఆ పదవి ఎందుకు?

- మనం ఎన్నుకున్న సర్పంచి గ్రామంలో లేకుంటే ఎలా ఉంటుంది?
- నారాయణపేట జిల్లా కోస్గిలో సభ
- కేసీఆర్ పై రేవంత్ రెడ్డి విమర్శనాస్త్రాలు
- ప్రతిపక్ష నేత సభకు రాని దుస్థితిని ఏమనాలి? అంటూ ఆగ్రహం

హైదరాబాద్,జనవరి26,(నిజం చెపుతాం) నారాయణపేట జిల్లా కోస్గిలో ఏర్పాటు చేసిన సభలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. ప్రతిపక్ష నేత సభకు రాని దుస్థితిని ఏమనాలి? విపక్ష నేతగా బాధ్యత నిర్వరించనప్పుడు ఆ పదవి ఎందుకు? మనం ఎన్నుకున్న సర్పంచి గ్రామంలో లేకుంటే ఎలా ఉంటుంది? అంటూ కేసీఆర్ పై ధ్వజమెత్తారు. పదేళ్లు అధికారంలో ఉండి ప్రజలకు మేలు చేయకపోగా... మేం ప్రాజెక్టుల కోసం భూసేకరణ చేస్తే ప్రజలను రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. “మన ప్రజలకు ఉపాధి కల్పించేందుకు పరిశ్రమలు తీసుకురావాలని ప్రయత్నించాను. కానీ, మాయమాటలు చెప్పి ప్రజలను రెచ్చగొట్టి పరిశ్రమలు అడ్డుకున్నారు. నా సోదరుడు ప్రజా సేవ చేస్తుంటే ఓర్వలేకపోతున్నారు... ఏం పదవి ఉందని ప్రశ్నిస్తున్నారు. కేసీఆర్ కుటుంబం లాగా... సోదరులు, బంధువులు అందరికీ పదవులు ఇస్తేనే మంచిదా? కేసీఆర్ లాగా కుటుంబంలో అందరికీ పదవులు ఇచ్చి దోపిడీ చేసే వ్యక్తిని



కాదు నేను. కేసీఆర్ కుమార్తె ఎన్నికల్లో ఓడిపోతే వెంటనే ఎమ్మెల్సీ చేశారు” అని విమర్శనాస్త్రాలు సంధించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉన్నప్పటికీ రేషన్ కార్డులు ఇవ్వలేదని మండిపడ్డారు. అర్హులైన వారందరికీ తాము రేషన్ కార్డులు ఇస్తామని వెల్లడించారు. రేషన్ కార్డు ఉన్న పేదలకు త్వరలోనే సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు.

## మానవత్వం చాటుకున్న మంత్రి నాదెండ్ల...

- విజయవాడ నుంచి గుంటూరు వెళుతున్న మంత్రి నాదెండ్ల ప్రకాశం బ్యారేజ్ వద్ద బైక్ ల ఢీ
- ఓ యువకుడి తలకు దెబ్బ
- తీవ్ర రక్తస్రావం కాకుండా కాపాడిన నాదెండ్ల



జనవరి26,(నిజం చెపుతాం) ఏపీ పౌరసరఫరాలు, ఆహారం, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మానవత్వం చాటుకున్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ యువకుడికి తీవ్ర రక్తస్రావం కాకుండా కాపాడారు. అతడికి ప్రథమ చికిత్స చేశారు. అసలేం జరిగిందంటే... మంత్రి నాదెండ్ల మనోహర్ విజయవాడ నుంచి గుంటూరు వెళుతున్నారు. ప్రకాశం బ్యారేజి వద్ద రెండు బైక్ లు ఢీకొన్న ఘటనలో ఓ యువకుడి తలకు దెబ్బతగిలింది.



## నాగేశ్వర్ రెడ్డి మంచి హస్తవాసి ఉన్న డాక్టర్: జగన్

- పద్మ పురస్కారాలు ప్రకటించిన కేంద్రం
- ఏఐజీ చైర్మన్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డికి పద్మ విభూషణ్
- శుభాకాంక్షలు తెలిపిన జగన్

అమరావతి,జనవరి26,(నిజం చెపుతాం) ఏషియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ (ఏఐజీ) వైద్య సంస్థ చైర్మన్, ప్రఖ్యాత వైద్య నిపుణుడు డాక్టర్ నాగేశ్వర్ రెడ్డికి కేంద్ర ప్రభుత్వం పద్మవిభూషణ్ ప్రకటించింది. దీనిపై ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ స్పందించారు. “విఖ్యాత వైద్యుడు డాక్టర్ నాగేశ్వర్ రెడ్డికి కేంద్ర ప్రభుత్వం పద్మవిభూషణ్ ప్రకటించిన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు. డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి గ్యాస్ట్రో ఎంటరాలజీ రంగంలో చేసిన పరిశోధనలు వైద్య రంగంలో గొప్పగా నిలిచిపోతాయి. ఆయన మంచి హస్తవాసి ఉన్న వైద్యుడు. రోగులకు ఆత్మీయతను పంచడమే కాకుండా, వారు కోలుకుని మామూలు మనుషులు అయ్యేందుకు వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపే గొప్ప మనసు ఆయన సొంతం.కొత్త కొత్త జబ్బులకు చికిత్స అందించడంలో నాగేశ్వర్ రెడ్డి సేవలు విశేషమైనవి. అత్యాధునిక వైద్య పద్ధతులు, చికిత్సా విధానాలను తెలంగాణ, ఏపీ సహా దేశమంతా విస్తరించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. అటువంటి డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని దేశం గొప్పగా గౌరవించుకోవడం తెలుగు వారందరికీ గర్వకారణం” అని జగన్ వివరించారు.

## స్కూలు ఆవరణలో కండోమ్ ప్యాకెట్లు, మద్యం సీసాలు..


- జగిత్యాల సీఎస్ఐ స్కూలులో ఘటన.. విద్యార్థినులతో శుభ్రం చేయిస్తున్న ఉపాధ్యాయులు
- సోషల్ మీడియాలో వైరల్ గా మారిన వీడియో
- పిల్లలతో శుభ్రం చేయించడంపై మండిపడుతున్న నెటిజన్లు

2



## పద్మ అవార్డుపై నటుడు అజిత్ భావోద్వేగం

జనవరి26,(నిజం చెపుతాం) దేశంలోనే మూడో అత్యున్నత పురస్కారం పద్మభూషణ్ అవార్డుకు తనను ఎంపిక చేయడంపై హీరో అజిత్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో తన తండ్రి జీవించి ఉంటే బాగుండేదంటూ భావోద్వేగానికి గురయ్యారు. ప్రభుత్వానికి, పరిశ్రమలో తనకు సహకరించిన వారికి, అభిమానులకు కృతజ్ఞతలు చెబుతూ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు.



# వర్సిటీలపై కేంద్రం పెత్తనాన్ని చూస్తూ ఊరుకోం

రాష్ట్రాల వర్సిటీలపై ఆధిపత్యం చెలాయించాలని చూడటం సాంస్కృతిక దాడిగా అభివర్ణించారు. ఈ విషయంలో మేధావులందరూ ఆలోచనలు చేయాలని పిలుపునిచ్చారు."కేంద్రం, రాష్ట్రాల అధికారాల విషయంలో రాజ్యాంగంలో స్పష్టంగా ఉన్నప్పటికీ దాని స్ఫూర్తికి విరుద్ధంగా చేసే ప్రయత్నాలపై సమష్టిగా కొట్లాడుతామని ప్రధానమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కుట్రను మాపై దాడిగానే భావిస్తాం. ఆ ప్రతిపాదనను తక్షణం ఉపసంహరించుకోవాలి. ఒక్కొక్కటిగా ఇలా చేస్తూపోతే చివరకు స్థానిక సంస్థలు, మున్సిపాలిటీలు, జిల్లా పరిషత్ లు కేవలం పన్నులు వసూలు చేసుకునే సంస్థలుగా మిగిలిపోతాయి.కొన్నేళ్లుగా విశ్వవిద్యాలయాలు నిర్లక్ష్యానికి గురయ్యాయి. ముఖ్యమంత్రిగా బాధ్యత తీసుకున్న మరుక్షణం మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసుకోవడానికి ఎంత ప్రాధాన్యత ఇచ్చానో విశ్వవిద్యాలయాల వీసీల నియామకానికి కూడా అంతే ప్రాధాన్యత ఇచ్చాను.వర్సిటీ వీసీల నియామకంలో సామాజిక న్యాయం అనే కోణానికి కూడా ప్రాధాన్యతనిచ్చాం. వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఉస్మానియా యూనివర్సిటీకి దాని చరిత్రలో ఏ రోజూ ఒక దళిత సామాజిక వర్గం నుంచి వచ్చిన వ్యక్తి వైస్ ఛాన్సలర్ గా నియమించబడలేదు. ఆ సామాజిక వర్గం నుంచి విద్యావేత్తను వీసీగా నియమించాం.విశ్వవిద్యాలయాల పునర్నిర్మాణం జరగాలి. మన కళ్ళ ముందే వాటి ప్రతిష్ఠ దిగజారుతుండడం చూస్తూ ఊరుకుంటే మనం ఈ సమాజానికి అన్యాయం చేసిన వాళ్ళమవుతాం.ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ విషయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వివరాలు తెప్పించుకుని సానుకూల నిర్ణయం తీసుకుంటారు. అనుభవం కలిగిన అధ్యాపకుల సేవలను వినియోగించుకోవాలన్న ఆలోచన చేస్తున్నాం. వర్సిటీల్లో ప్రొఫెసర్ల పదవీ విరమణ వయస్సును 65 ఏళ్లకు పెంచాలన్న ఆలోచన ఉంది" అని రేవంత్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ వి. బాలకిష్టారెడ్డి, వర్సిటీ వీసీ ఘంటా చక్రపాణి, ప్రొఫెసర్లు, మేధావులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# స్కూలు ఆవరణలో కండోమ్ ప్యాకెట్లు, మద్యం సీసాలు...

పాఠశాల ఆవరణలో మద్యం సీసాలు, కండోమ్ ప్యాకెట్లు కనిపించడంతో జగిత్యాలలో కలకలం రేగింది. గణతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించి ఏర్పాట్లలో భాగంగా శనివారం కొంతమంది విద్యార్థులు స్కూలు ఆవరణను శుభ్రం చేస్తున్నారు. చెట్లకింద, మైదానంలో పేరుకుపోయిన చెత్తను తొలగిస్తుండగా మద్యం సీసాలు, వాడిపడేసిన కండోమ్ ప్యాకెట్ కనిపించాయంటూ టీచర్లు ఆవేదన వ్యక్తం చేశారు.పవిత్రమైన పాఠశాల ఆవరణను ఆకతాయిలు అసాంఘిక కార్యక్రమాలకు కేంద్రంగా చేసుకున్నారంటూ వాపోయారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్ స్కూల్ ఇంటర్నేషన్ (%జూ×%) ఎయిడెడ్ బాలికల పాఠశాలలో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రస్తుతం ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అయితే, బాలికలతో పాఠశాల ఆవరణను శుభ్రం చేయించడం ఏంటని ఉపాధ్యాయులపై స్థానికులు, నెటిజన్లు మండిపడుతున్నారు.

# జిల్లా లో మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థులను ఫ్లైట్ లో ఢిల్లీ టూర్ తీసుకెళ్తా : మాజి ఎంపీటీసీ కరుణాకర్.



తుర్కపల్లి, జనవరి 26(నిజం చెపుతాం) : 76 వ ఘనతంత్రదినోత్సవం సందర్భంగా తుర్కపల్లి మండలం లోని దత్తాయిపల్లి గ్రామ ఉన్నత పాఠశాల లో గరిగిన కార్యక్రమ నికి ముఖ్య అతిధిగా గ పాల్గొన్న మాజి ఎంపీటీసీ గిద్దె కరుణాకర్ ఆటల పోటీలో గోలపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దత్తాయిపల్లి గ్రామ ఉన్నత పాఠశాల లోని విద్యార్థులు జిల్లా స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించిన వారిని ఫ్లైట్ లో ఢిల్లీ టూర్ తీసుకెళ్తాను అని అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు స్వరూప రాని,అమ్మ ఆదర్శ పాఠశాల చేర్మన్ ధ్యానబోయిన రాని,ఉపాధ్యాయ బృందం, గ్రామ యువకులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి బియ్యం అందజేసిన బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కంతుల శంకర్




ఆలేరు జనవరి 26 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఇటీవల మరణించిన తోట సిద్దయ్య కుటుంబానికి బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కంతుల శంకర్ వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి 50 కిలోల బియ్యన్ని అందజేసి,వారి కుటుంబానికి బీజేవైఎం వెన్ను దన్నుగా నిలుస్తుందని అన్ని విధాలా ఆదుకుంటామని వారికి అండ దండగా ఉంటామని మనో ధైర్యన్ని నింపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిలర్ నెంబర్ వడ్డమాను నరేందర్ బూత్ అధ్యక్షులు ఎగిడి సిద్ధులు,మైనార్టీ మోర్చా,నాయకులు ఎండి.మక్షుద్,బింగి భాను,గౌర సాయి,కంతుల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు





## నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ..

చౌటుప్పల్,జనవరి 26(నిజం చెపుతాం): చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నేతాజీ యువజన సంఘం ఆవరణలో సంఘం అధ్యక్షులు దేప శ్యాంసుందర్ ముదిరాజ్ మరియు సంఘం పెద్దలు యువకులు సభ్యులు అందరూ కలిసి జెండా పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సంఘం సీనియర్ సభ్యులు మాజీ సర్పంచ్ పబ్బు రాజు గౌడ్ మరియు సంఘ ప్రధాన కార్యదర్శి ముదిగొండ మహేష్,ఉపాధ్యక్షులు రాచర్ల ఈశ్వర్,సభ్యులు అత్తపురం భుపాల్ రెడ్డి,మల్కాజిగిరి బాబు,మునుకుంట్ల నర్సింహా గౌడ్,ఈడ్దుల హరిప్రసాద్ దేవరబోయిన దామోదార్,ఈడ్దుల సురేష్,బుర్ర ముత్యాలు,పబ్బు శ్రీనివాస్,ఈడ్దుల మస్తాన్ బాబు,మల్కాజిగిరి గిరి వర్ధన్,దౌడి యాదగిరి,గోపానబోయిన నాగేష్,సిల్వేరు గణేష్,గుండ్ల అశోక్,ఈడ్దుల ఈంద్రసేనా నెల్కికంటి హరిప్రసాద్ యువరాజ్ బాబు,కేశవ,శివ కుమార్,విజయ్ కుమార్,సాయి నేత,లింగస్వామి,రాజు రెడ్డి, మహిపాల్,రాజేష్,మల్లేష్,శంకర్,శ్రీకాంత్,సందీవ్, సురేందర్,చింటు, తిరమలేష్,సాయి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



**చౌటుప్పల్,జనవరి 26(నిజం చెపుతాం):** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు గోశిక వినయ్ డా బిఆర్ అంబేద్కర్, భారత మాత చిత్రపటాలకు పూలమాల వేసి వారి చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు.చౌటుప్పల్ పట్టణ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గ్లోబల్ కంటి హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోలి శ్రీను,బత్తుల యశ్వంత్, అయిటిపములు మల్లికార్జున,అవిరెను రాజు,గోశిక చాణక్య,గంజి క్రాంతి,గోశిక శ్రావణ్,గంజి పవన్, మాణిక్యం,కందగట్ల బిక్షపతి,చిక్క నర్సింహా, గోశిక ప్రభాకర్,గోశిక రవి, కర్నాటి శ్రీశైలం,బడుగు కృష్ణ,అప్పం జనార్ధన్,పాపని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



**వలిగొండ జనవరి 26 (నిజం చెపుతాం)** ఆదివారం భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని వెల్వర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో పార్టీ ఆఫీస్ వద్ద భారత జాతీయ మువ్వన్నెల జండా ను అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బత్తెపు అంజయ్య, కలుకూరి చంద్రయ్య, ఉక్కుర్తి చంద్రయ్య, బైరు సైదులు, పిట్టల గణేష్, మల్లం ఉపేందర్, చెవ్వ నాగరాజు, కాసుల నవీన్, ఎడవల్లి నరసింహ, గంజి అశోక్, దుడ్డు రమేష్, బూడిద రమేష్, మైసయ్య, సంజీవ, మల్లేష్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



**చౌటుప్పల్,జనవరి 26(నిజం చెపుతాం):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి టోల్ ప్లాజా వద్ద సర్వే నెంబర్ 611,612లో పంతంగి వాస్తవ్యులు భారతరాజు శంకరయ్య వ్యవసాయ క్షేత్రం మరియు శ్రీ పరమసిద్ధి వినాయక దేవాలయ ప్రాంగణంలో76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బాతరాజు శంకరయ్య మాట్లాడుతూ స్వాతంత్ర భారతావనికి ప్రపంచంలోని ముఖ్య దేశాల రాజ్యాంగాలన్నిటిని చదివి భారత దేశ పౌరులకు ప్రపంచంలోకెల్లా అత్యున్నతమైన రాజ్యాంగాన్ని రచించి, బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తూ భారతావనికి తను రాసిన రాజ్యాంగాన్ని అంకితం చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.ఆ మహనీయుడు చూపిన బాటలో నేటి యువత నడవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాతరాజు సత్యం,బోయ సంజీవ,మాజీ ఉపసర్పంచ్ బోయ అంబేద్కర్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సురిగి రాజు,బాతరాజు వెంకటేష్,బండ శేఖర్,మాధగోని శంకర్,పబ్బు శ్రీను,కడగంచి నాగేష్,బొంగు రాజు,బర్రె మల్లికార్జున్,ఎడ్ల శ్రీను, కుమారస్వామి,ఉయ్యాల పరమేష్ తదితరులు పాల్గొన్నారు

## - జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

**చౌటుప్పల్,జనవరి 26(నిజం చెపుతాం):** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని పురపాలక సంఘం కార్యాలయంలో76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగామున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు.మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహా రెడ్డి చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. చైర్మన్ వెన్ రెడ్డి రాజు చౌటుప్పల పట్టణ ప్రజలందరికీ 76,వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు,ప్రజా ప్రతినిధులు, అధికారులు,పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



**నకిరేకల్ జనవరి 26 ( నిజం చెప్తాం ):** నకిరేకల్ పట్టణంలోని హరికృష్ణ మెడికల్ ఆవరణంలో పట్టణంలోని కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు మిరియాల కనకయ్య ఆధ్వర్యంలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మిరియాల కనకయ్య మాట్లాడుతూ స్వాతంత్ర భారత వనికి ప్రపంచంలోని ముఖ్య దేశాల రాజ్యాంగాలన్నింటిని చదివి భారతదేశ పౌరులకు ప్రపంచంలోకెల్లా అత్యుత్తమమైన రాజ్యాంగాన్ని రచించి బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తూ రాసిన రాజ్యాంగాన్ని అంకితం చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు ఆ మహనీయుడు చూపిన బాటను నేడు యువత నడవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చిలుకూరి విశ్వనాథం కార్యదర్శి కోట సతీష్ కుమార్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ యానాల రజనీకాంత్ రెడ్డి కోశాధికారి మిరియాల రమేష్ మాజీ అధ్యక్షులు దుస్స సత్యనారాయణ చిలుకూరి వెంకటేశ్వర్లు కోటగిరి శ్రీనివాస్ రామాంజనేయులు అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



**రాజపేట,జనవరి26 (నిజంచెపుతాం)** రాజపేట మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దామోదర్ ,మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి శ్యామ్ సుందర్, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ అనిల్ కుమార్,రాజాపేట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ప్రత్యేక అధికారి ఎంపిఓ ఆవుల కిషన్, ప్రభుత్వ,ప్రైవేటు విద్యా సంస్థల్లో,మండల వ్యాప్తంగా మరియు వివిధ రాజకీయ పార్టీ కార్యాలయంలో మువ్వెనల జెండాను ఎగర వేశారు.



**వలిగొండ జనవరి 26 (నిజం చెపుతాం)** భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మండల మాల మహానాడు, సమత సైనిక్ దళ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర భారత జాతీయ మువ్వన్నెల జెండా మాల మహానాడు మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల యాదగిరి, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు గుజ్జుక మల్లన్న, జిల్లా సీనియర్ నాయకులు మామిళ్ల రత్నయ్య, రాపోలు పవన్ కుమార్, మండల ఉపాధ్యక్షులు బుంగ శేఖర్, కార్యదర్శి కాశమల్ల శేఖర్, కట్ట దానయ్య ముఖ్య అతిథులుగా పిఎసిఎస్ చైర్మన్ సురుకంటి వెంకటరెడ్డి, బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి, అయిటిపాముల ప్రభాకర్, బుడగ జంగాల నాయకులు కళ్లెం ముత్తు, కళ్లెం వెంకటేష్, ఎదురుగట్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



**ఆలేరు జనవరి 26 (నిజం చెపుతాం)** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని మూడవ వార్డులో ఆదివారం నాడు గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆలేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం.ఏ.ఏజాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు మూడవ సభ్యులు,ప్రజలు పాల్గొన్నారు.



**మునుగోడు జనవరి 26 (నిజం న్యూస్):** మునుగోడు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ఇరిగి రవి మాట్లాడుతూ స్వాతంత్ర భారతావనికి ప్రపంచంలోని ముఖ్య దేశాల రాజ్యాంగాలన్నిటిని చదివి భారత దేశ పౌరులకు ప్రపంచంలోకెల్లా అత్యున్నతమైన రాజ్యాంగాన్ని రచించి, బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తూ భారతావనికి తను రాసిన రాజ్యాంగాన్ని అంకితం చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.ఆ మహనీయుడు చూపిన బాటలో నేటి యువత నడవాలని కోరారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పోలీస్ ఉన్నంత అధికారులకు, మండల నాయకులు, రిపోర్టర్లు తదితరులు పాల్గొన్నారు...

# వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



వలిగొండ జనవరి 26 (నిజం చెపుతాం)%వీ% మండల కేంద్రంలోని వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల తహసిల్దార్ పి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఎగరవేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం కోసం సమరయోధులు చేసిన త్యాగాలను గుర్తుచేసుకొని కొనియాడారు. అంతేకాకుండా నేటి యువత చెడు అలవాట్లకు పోకుండా సరైన మార్గం ఎంచుకొని సమరయోధులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు పోవాలని రాబోయే రోజుల్లో నేటి యువతనే దేశానికి ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి డి.జితేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి, కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి,కంకల కృష్ణయ్య, బోళ్ల శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మన్ సురకంటి వెంకటరెడ్డి, బత్తిని సహదేవ్ గౌడ్,కుందారపు కొమురయ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మనోహర్, ఏపీఎం జానీ, వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, అధ్యక్షుడు బాలగోని హనుమంతు గౌడ్, ఆంధ్రజ్యోతి రిపోర్టర్ దూలం శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు రెబ్బ కుమారస్వామి, బోడిగే సుదర్శన్, దేశపాక కృష్ణ స్వామి, దంతూరి లక్ష్మయ్య, మార్క భగవంత, ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజయ్య, బిజెపి రాష్ట్ర నాయకులు బందారపు లింగస్వామి, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సాయిని యాదగిరి, సిపిఐ మండల కార్యదర్శి యాదయ్య, టిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు పల్సం రాజు గౌడ్, లక్ష్మీనారాయణ, బత్తిని వరుణ్ గౌడ్, బత్తిని చిన్న నాగేష్ గౌడ్, కొండూరు సాయి గౌడ్ ,బుగ్గ ఉదయ్, ఓర్సు మనోజ్, మాసంపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల దాడిలో 16 గొర్రెల మృత్యువాత



యాదగిరిగుట్ట,జనవరి 26(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామానికి చెందిన దడిగే ఐలయ్య గొర్రెల మందపై వీధి కుక్కలుఆదివారం తెల్లవారుజామున దాడి చేసి 16 గొర్రెలను చంపేశాయి. దీంతో దాదాపు రూ.లక్షన్నర నష్టం వాటిలిందని దడిగే ఐలయ్య ఆరోపించారు. ఎంతో కష్టపడి పెంచుకుంటున్న గొర్రెలు కుక్కల దాడిలో మృతి చెందడంతో కన్నీరు మున్నీరుగా విలపించారు. వీధి కుక్కలను పంచాయతీ వారు నిర్మూలించి. పరిహారం అందేలా అధికారులు చొరవ చూపాలని కోరారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి బెజాడి కుమార్ మాట్లాడుతూ. గ్రామాల్లో వీధి కుక్కల బెడద ఎక్కువై చిన్నపిల్లలు,గొర్రెల మందలపై,పశువులపై దాడులు చేస్తున్నాయని అధికారులు స్పందించి నివారణ చర్యలు చేపట్టాలని, కుక్కల దాడిలో మృతి చెందిన గొర్రెల కాపరిని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,అధికారులు ఆదుకొని ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొండము అశోక్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, బర్మ సత్తయ్య, సిద్ధులు, ఇప్ప శ్రీనివాస్,ఒగ్గు వెంకటేష్, దడిగే రాజయ్య రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వీరాంజనేయ భవన నిర్మాణ కార్మిక సంఘ భవనాన్ని ప్రారంభించిన మునుగోడు ఎమ్మెల్యే

చౌటుప్పల్,జనవరి 26(నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారం నందుగల వీరాంజనేయ భవనిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నూతన భవనాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు హాజరై ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇంటి నిర్మాణంలో భవన నిర్మాణ కార్మికుల పాత్ర గణనీయమైనదని కొనియాడారు. మున్సిపల్ చైర్మన్ వారి యొక్క సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి,కొయ్యడ సైదులు,గౌరవ అధ్యక్షులు కానుగు బాలరాజు, గుండెబోయిన ఆంజనేయులు,బద్రి గాలయ్య,చుక్క యాదయ్య,ఎర్ర లింగస్వామి వీరాంజనేయ భవనిర్మాణ కార్మిక సంఘ లక్కారం అధ్యక్షులు లందగిరి వెంకటేశం,ప్రధాన కార్యదర్శి లందగిరి యాదయ్య, కోశాధికారి రేఖ మల్లయ్య,కడుపు ముత్తయ్య,కానుగు జంగయ్య,అంబటి రాములు,కడుపు లింగస్వామి,పెద్దిరెడ్డి వెంకటేశం,బద్రి మల్లయ్య,దేశెట్ల వెంకటేశం,గొడుగు లక్ష్మయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# భార్య,కూతురు అదృశ్యం



**- పోలీస్ స్టేషన్లో యువకుని ఫిర్యాదు**

చౌటుప్పల్,జనవరి 26 (నిజంచెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలో యువతి మరియు ఆమె కుమార్తె అదృశ్యమైన సంఘటన చోటుచేసుకుంది.చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని దండు మల్కాపురం గ్రామానికి చెందిన మహమ్మద్ అజీంఖాన్(39) వృత్తిరీత్యా వెల్డింగ్ పని చేస్తాడని,అతనికి 2013లో షేక్ అఫ్రిన్(31)తో పెళ్లి జరిగింది.వారికి సోహిల్ ఖాన్(11),సఫా బేగం(9)ఇద్దరు పిల్లలు ఉన్నారని,తేదీ 25-1-2025న అజింఖాన్ ఉదయం 9:00గంటలకు పనికి వెళ్ళి మధ్యాహ్నం సుమారు 2:00 గంటల సమయంలో ఇంటికి తిరిగి వచ్చాడని,తన భార్య,కూతురు ఇద్దరు ఒక ఫంక్షన్ కు వెళ్లగా,ఇంతవరకు తన భార్య కూతురు ఇంటికి తిరిగి రాలేదని,తెలిసిన వారి ఇళ్లలో మరియు బంధువులకు ఫోన్ చేయగా తనకు మాకు తెలియదని చెప్పారన్నారు.ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ వస్తుందని,ఎలాగైనా తన భార్య కూతుర్ని వెతికి తనకు అప్పగించాల్సిందిగా స్థానిక చౌటుప్పల్ పోలీస్ స్టేషన్లో అజీంఖాన్ ఫిర్యాదు చేశారన్నారు.అతని ఫిర్యాదు పై ఎస్ఐ కే.యాదగిరి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలియజేశారు.

# సింగారం పాఠశాలకు టేబుళ్లు, బీరువా అందజేత



మునుగోడు జనవరి 26 (నిజం న్యూస్): మునుగోడు మండలం సింగారం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో మౌలిక వసతులనూెరుగుపరిచేందుకు ఇద్దరు పూర్వ విద్యార్థులు ముందుకొచ్చారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉప్పునూతల రమేష్ 5 టేబుళ్లను, అదేవిధంగా సోమగాని రమేష్ ఒక బీరువాను అందజేశారు.పాఠశాల విద్యార్థులకు ఆపద్బాంధవ ట్రస్టు ఆధ్వర్యంలో కోడి చంటి, పిట్టల వెంకటేశ్వర్లు ఆటల పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. వారిని ప్రదానోపాధ్యాయురాలు ధనలక్ష్మి, ఉపాధ్యాయులు ఎన్. నరేందర్, జె.మంజుల ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు వారిని అభినందించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె.గీత, జిల్లా వెంకటేశ్వర్లు, పోగుల ప్రకాష్, కుంభం చెన్నారెడ్డి, గుర్రాల సురేష్, గుర్రాల యశోద, కోతి సుగుణ, యువకులు, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విజయ ఫార్మ్ ఆధ్వర్యంలో ఆటల పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేత



తుర్కపల్లి, జనవరి 26(నిజం చెపుతాం) : 76 వ ఘనతంత్రదినోత్సవం సందర్బంగా తుర్కపల్లి మండల కేంద్రం తో పాటు మండలం లోని అన్ని గ్రామాలలో ఘనతంత్రాదినోత్సవని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా దత్తాయిపల్లి గ్రామ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీ లు నిర్వహించగా గెలుపొందిన విద్యార్థులకు కీర్తి శేషులు గొప్ప సురేందర్ రెడ్డి జ్ఞాపకర్థం విజయ ఫార్మ్ అధినేత గొప్ప లింగ రెడ్డి,అమ్మ ఆదర్శ పాఠశాల చేర్మన్ ధ్యానబోయిన రాణి పోచయ్య, ప్రధానోపాధ్యాయులు స్వరూప రాణి, మాజి ఎంపీటీసీ గిద్దె కరుణాకర్ చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ సందర్బంగా చేర్మన్ రాణి మాట్లాడుతూ విజయ ఫార్మా అధినేత లింగారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఎల్లా వేళల పాఠశాలకు సేవాలాందించాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయ బృందం,కమిటీ సభ్యులు,గ్రామ యువకులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి మంజూరి పత్రాలు అందించిన ఆలేరు మార్కెట్ కమిటీ చేర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి...



తుర్కపల్లి, జనవరి 26(నిజం చెపుతాం) : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనా లో ప్రతిష్టత్మకం గ చేపట్టిన 4 పథకాలు అయినా ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా, రేషన్ కార్డు ల పంపిణి కార్యక్రమాన్ని తుర్కపల్లి మండలం, కోనాపూర్ గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగ ఎంపిక చెసి, ఇట్టి కార్యక్రమాన్ని మండల స్పెషల్ ఆఫీసర్ జగదీష్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం కోనాపూర్ గ్రామం లో నిర్వహించగా ఆలేరు మార్కెట్ కమిటీ చేర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని 29 ఇందిరమ్మ ఇండ్లు కు,2 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు,25 రేషన్ కార్డులు, 571 మంది రైతులు రైతు భరోసా కు అర్హులు కాగా అందరికి మంజూరి పత్రాలు అందించారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజలకు ఇండ్లు ఇవ్వలేదని,గత పది సంవత్సరాలు గ రేషన్ కార్డులు లేక చాలా ఇబ్బంది పడుతున్నారని, ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ప్రజలకి 4 పథకాలు అందించటం చాలా సంతోషమని అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, కోనాపూర్ గ్రామ మాజి ఉపసర్పంచ్ చాడ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పైలట్ ప్రాజెక్టు కోనాపూర్ గ్రామాన్ని ఎంపిక చెసి అర్హులందరికి 4 పథకాలు అందించినందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అలాగే తన గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయటానికి ఏ మాత్రం వెనుకకు పోను అని, ఎల్లవేళలా గ్రామం కోసం ముందుంటాను అని కోనాపూర్ గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో ఝూన్సీ లక్ష్మీబాయి, డిప్యూటీ తాసిల్దార్ కల్పన,ఎంపీఓ వెంకటేశ్వర్లు,ఏ పి ఓ నర్సింహా, ఆర్ఐ జహంగీర్,ఏ ఈ ఓ లు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు, రెవెన్యూ శాఖ అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలో రన్నించాలి...

మునుగోడు జనవరి 26 (నిజం న్యూస్): విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలో పట్టుదలతో రన్నించి పాఠశాలకు మంచి గుర్తింపులు తీసుకురావాలని జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు మందుల సైదులు అన్నారు . ఆదివారం మండలంలోని కొరటికల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించిన క్రీడలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు మండల జిల్లా స్థాయిలో నిర్వహించే క్రీడా , పోటీపరీక్షలలో పాల్గొనేందుకు తమ వంతు ఎల్లప్పుడూ సహకారం ఉంటుందని తెలిపారు. పదవ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత ఫలితాలు సాధించే విధంగా విద్యార్థులు కష్టపడి చదవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మాజీ చైర్మన్ దండు లింగస్వామి , మందుల పాండు, ప్రధాన ఉపాధ్యాయులు మల్లేశం , మందుల అంజయ్య, పాఠశాల చైర్మన్ జయశ్రీ , ఎల్లంకి రమేష్ , అయితగోని నగేష్ , బొడ్డుపల్లి సందీప్ , అద్దంకి రామలింగం , బొల్లం శ్రీను ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు...


# మహనీయుల స్ఫూర్తితో... విద్యార్థులు ముందుకు సాగాలి : నాగయిపల్లి మల్లేష్..

**- గంధమల్ల పాఠశాలకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన మల్లేష్ కు గ్రామ ప్రజల నీరాజనాలు.**



తుర్కపల్లి, జనవరి 26(నిజం చెపుతాం) :మహనీయుల స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు సాగాలని, చిన్నప్పటి నుంచే ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని ఉత్తములుగా ఎదగాలని విద్యార్థులకు నాగాయిపల్లి మల్లేష్ పిలుపునిచ్చారు. తుర్కపల్లి మండల పరిధిలోని గంధమల్ల గ్రామంలో గణతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నాగాయిపల్లి మల్లేష్ హాజరై మాట్లాడుతూ... గతంలో పేదరికంలో మగ్గుతూ చదువుకోవాలంటే ఆర్థిక ఇబ్బందులు ఉండేవని... చదువుకు పేదరికం అడ్డుకాదని.చదివేతేనే భవిష్యత్తు ఉంటుందని అన్నారు. చదువును ఎవ్వరూ మధ్యలో ఆపవద్దని.పదిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పరితోషికం అందజేస్తానని అన్నారు. అనంతరం పాఠశాలకు సీసీ కెమెరాలు అందజేసిన మల్లేష్ కు పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలు



ఇల్లంతకుంట జనవరి 26(నిజం చెపుతాం ) ఇల్లంతకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001-02 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలకు సానిటరీ పాడ్ బర్నింగ్ మిషన్ బహుమతిగా అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము చదుకున్న పాఠశాల,ఉపాధ్యాయులకు ఎంతో ఋణపడి ఉన్నామని,ఇలా తమ పాఠశాలకు కానుకను అందజేయడం సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థుల మామిడి రజినీకాంత్,యండి సయ్యద్,మామిడి పర్శరాముబొల్లం ధనుంజయ్,కసుపాక కిషన్,వోరెం విజయ్ చందర్,యేనుగుల శ్రీనివాస్,మంథ రాజు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది



మునుగోడు జనవరి 26 (నిజం న్యూస్): మునుగోడు జనవరి 26 : భారత రాజ్యాంగం అమలుకు వచ్చిన రోజు సందర్భంగా మునుగోడు మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగినది. ఈ సందర్భంగా పెరుమాల్ల ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని బాబా సాహెబ్ ఆశయాలను సాధించాలని కోరారు..గాదరి దశరథ,బొల్లు సైదులు, పెరుమాండ్ల ప్రణయ్,బెల్లపు బాల శివరాజ్, గోలి భాను,ముచ్చపోతుల భరత్, గాలి జీవన్,బెల్లపు ప్రసాద్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు కులస్తులు పాల్గొన్నారు...

# మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం



వలిగొండ జనవరి 26 (నిజం చెపుతాం) భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మండల మాల మహానాడు, సమత సైనిక్ దళ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర భారత జాతీయ మువ్వన్నెల జెండా మాల మహానాడు మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల యాదగిరి, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు గుజ్జుక మల్లన్న, జిల్లా సీనియర్ నాయకులు మామిళ్ల రత్నయ్య, రాపోలు పవన్ కుమార్, మండల ఉపాధ్యక్షులు బుంగ శేఖర్, కార్యదర్శి కాశమల్ల శేఖర్, కట్ట దానయ్య ముఖ్య అతిథులుగా పిఎసిఎస్ చైర్మన్ సురుకంటి వెంకటరెడ్డి, బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి, అయిటిపాముల ప్రభాకర్, బుడగ జంగాల నాయకులు కళ్లెం ముత్తు, కళ్లెం వెంకటేష్, ఎదురుగట్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేసిన..జెల్ల పరమేష్ గౌడ్



రాజపేట, జనవరి26 (నిజంచెపుతాం) రాజపేట మండలం బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆదివారం సామాజికవేత్త, జెల్ల ఫౌండేషన్ చైర్మన్ పరమేష్ గౌడ్ సుమారు 100 మంది విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్లు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పరమేష్ గౌడ్ ని అభినందించారు.

# 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు



ఇల్లంతకుంట జనవరి 26(నిజం చెపుతాం ) ఇల్లంతకుంట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వడ్డిక అనిల్ రెడ్డి ఇందులో ఏఎస్సై ఫసియుద్దీన్, ఎఎంసి వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, డైరెక్టర్ వీరేశం, ప్రెస్ క్లబ్ సభ్యులు ఎర్రోజు రాజేందర్, రాకం సుమన్, పైడి రాజు, దయ్యాల సురేష్, ఎండీ సలీం, న్యాలం చందు, కృష్ణకాంత్, కాంగ్రెస్ మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు ఎండీ జమాల్, అనిల్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## అవార్డుల ప్రధానం - దిశా నిర్దేశం



గూడూరు ప్రతినిధి జనవరి 25 నిజం చెబుతాం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి గూడూరు స్టేషన్ సిఐ ఎన్ బిక్షపతి, హెడ్ కానిస్టేబుల్ పి.బుచ్చయ్య, కానిస్టేబుల్ కె సుధాకర్ లను అవార్డులకు ఎంపిక చేయగా వాటిని వరంగల్ డిప్యూటీ కమిషనర్ శ్రీ జి అంజన్ రావు గారు సిఐ ఎన్ బిక్షపతి, హెడ్ కానిస్టేబుల్ శ్రీ పి.బుచ్చయ్య, కానిస్టేబుల్ శ్రీ కె సుధాకర్ లకు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ శ్రీ అంజన్ రావు గారు మాట్లాడుతూ ఒకే స్టేషన్ నుంచి ముగ్గురు రాష్ట్ర ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి అవార్డుకు ఎంపిక కావటం అభినందనీయమని ప్రశంసించారు. అలాగే ప్రస్తుతం నడుస్తున్నటువంటి గుడుంబా నిర్మూలన స్పెషల్ డ్రైవ్ లో చాలా యాక్టివ్ గా పని చేయాలని, పనిచేసి గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నాటు సారాయిని పూర్తిగా నిర్మూలించాలని దిశ నిర్దేశం చేయడం జరిగింది.

## కూలీల శ్రమను దోచుకుంటున్న ఇటుక బట్టీల వ్యాపారాలు.2

**- ప్రభుత్వ ఆదాయానికి పెద్ద మొత్తంలో గండి కొడుతున్న ఇటుక బట్టి వ్యాపారులు.**

**- 1/70 అమల్లో ఉన్న ఈ మండలాల లోనీ కోయ, గిరిజనుల వద్ద అతి తక్కువ ధరకు భూములను లీజుకు తీసుకొని ఎలాంటి ప్రభుత్వ లైసెన్స్ లేకుండా బట్టీల వ్యాపారం చేస్తున్న గిరిజనేతరులు.**

**- గ్రామపంచాయతీ, మైనింగ్ శాఖల అనుమతులు లేకుండా ఈ శాఖలకు వచ్చే ఆదాయం చెల్లించకుండా లక్షలాది రూపాయలు సంపాదిస్తున్న ఇటుక బట్టి వ్యాపారులు.**

**- రోడ్డుకు ఇరువైపులా ఉండే కోయ, గిరిజనుల విలువైన భూములలో ఇటుక బట్టీలు పెట్టి కోట్లు సంపాదిస్తున్న గిరిజనేతరులు.**

**- ఇంత పెద్ద మొత్తంలో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతున్న చూస్తూ మౌనం వహిస్తున్న సంబంధిత శాఖలు.**

**- సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, జిల్లా పాలన అధికారి ఈ గిరిజనేతరుల ఇటుక బట్టీల వ్యాపారంపై నజర్ వేస్తారా?**

**- రాత్రికి రాత్రి బయ్యారం పెద్ద చెరువు నుండి మట్టిని తోలి తమ ఇటుక బట్టీల కాడ డంప్ చేసుకుంటున్నారు.**





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 26, (నిజం న్యూస్).మహబూబాబాద్ జిల్లా లోని పలు మండలాలలో ముఖ్యంగా బయ్యారం మండలంలో ని సత్యనారాయణపురం, కొత్తపేట, అంధనాలపాడు. నుండి సుమారుల ఇల్లెందు వరకు రోడ్డుకు ఇరువైపులా ఇటుక బట్టీలు పెట్టి1/70 యాక్టును కూడా ఖాతర్ చేయకుండా కోయ, గిరిజనుల భూములను అతి చౌకగా కౌలుకు తీసుకుని ఇటుక బట్టీల వ్యాపారం చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి పెద్ద మొత్తంలో గండి పెడుతూ, లక్షల్లో సంపాదిస్తున్న గిరిజనేతరులు. చత్తీస్గడ్, ఒరిస్సా రాష్ట్రాలనుండి ఇటుక బట్టీలలో పనిచేయడానికి కూలీలను మధ్యవర్తుల ద్వారా పిలిపించుకొని వారికి ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా వారి శ్రమను కూడా దోచుకుంటున్న ఇటుక బట్టీల వ్యాపారులు. శ్రమకు తగ్గ వేతనం ఇవ్వకుండా, వారికి సరియైన వసతులు కల్పించడం లేదు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇటుక బట్టీల కూలీలకు సరియైన వసతి కల్పించాలి. వారి ఆరోగ్య పరిస్థితిలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి. చదువుకునే వారి పిల్లలకు స్కూల్లో చేర్పించాలి. కూలికి తగ్గ వేతనం చెల్లించాలి. కానీ ఇవేవీ చేయకుండా ఇటుక బట్టి కూలీలు గట్టిగా గాలి వస్తే కూలిపోయే చిన్న చిన్న గుడిసెలు వేసుకొని అందులో నివాసం ఉంటూ తేలు,పాములతో సహజీవనం చేస్తున్నారు. దుర్భరమైన జీవితం గడుపుతున్నారు. ఇక వారి పిల్లలు కూడా చదువు, సంధ్య లేకుండా తల్లిదండ్రులతోనే ఇటుక బట్టీలలో పనిచేస్తూ వారి బాల్యాన్ని కూడా ఇటుక బట్టీల కు అంకితం చేస్తున్నారు. ఇంతటి దుర్భరమైన పరిస్థితులలో జీవనం గడుపుతున్న వీరిని పట్టించుకునే ఏ ప్రభుత్వ శాఖ కూడా ముందుకు రావడం లేదు. సంబంధిత శాఖలే కానీ, జిల్లా పాలనాధికారే గాని ఇకపై ఈ బడుగు జీవుల కూలీలపై నజర్ పెట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

మిగతాది రేపు.

## జర్నలిస్ట్ మిత్రునికి చేయూత..

**- డోర్నకల్ నియోజక వర్గ ఎలక్ట్రానిక్ మీడియా తరుపున బియ్యం,ఆర్థిక సహాయం అందజేత.**



డోర్నకల్ నియోజకవర్గం ఇన్చార్జి మరిపెడ జనవరి 26 నిజం న్యూస్మహబూబాబాద్ జిల్లా దంతాల పల్లి మండలం కుమ్మరి కుంట్ల గ్రామానికి చెందిన ఈటివి నియోజక వర్గ జర్నలిస్టు జుజ్జూరి వెంకటేశ్వర్లు మాతృమూర్తి జుజ్జురి ముత్తిలింగమ్మ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందింది..వెంకటేశ్వర్లు కుటుంబాన్ని డోర్నకల్ ఎలక్ట్రానిక్ మీడియా బృందం పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పించారు .వారి కుటుంబానికి ఎలాక్ట్రానికి మీడియా తోడుగా ఉంటుందని అన్నారు.దీంతో పాటుగా 10వేల రూపాయలు, క్వింట బియ్యాన్ని అందచేసారు.ఈ కార్యక్రమంలో డోర్నకల్ నియోజక వర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు చెలమల్ల కిరణ్,కార్యదర్శి గండి విష్ణు, సృజన్,సతీష్,నర్సన్న పాల్గొన్నారు..

## ఘనంగా గణతంత్ర వేడుకలు...



బయ్యారం:జనవరి. 26.(నిజం చెపుతాం)బయ్యారం మండల కేంద్రంలో బయ్యారం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ప్రెస్ క్లబ్ వ్యవస్థాపకులు, సీనియర్ పాత్రికేయులు, నాయిని.ఇంద్ర రెడ్డి త్రివర్ణపతాకాన్ని విష్కరించారు.అనంతరంప్రెస్ క్లబ్ అధ్యక్షులు సంకపల్లి సుమన్ రెడ్డి ,మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని 2 సం,,ల నెలల 11 నెలల 18 రోజులు రచించి నూతన రాజ్యాంగాన్ని మనకు ఇచ్చారని స్వాతంత్రం వచ్చిన తర్వాత భారత ప్రజలకు అందించిన రాజ్యాంగం మహాశక్తి అని కొనియాడారు, దానిని అమలు చేసుకొని అనుభవిస్తున్నామని అన్నారు.మండలంలో గణతంత్ర వేడుకలు పలు ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాల్లోఘనంగా నిర్వహించారు.అటవీశాఖ కార్యాలయం,పోలీస్ శాఖ,మండల అభివృద్ధి కార్యాలయం,రెవిన్యూ శాఖ,గ్రామపంచాయతీ కార్యాలయాల్లో, పిఎమ్ఎచ్ మహిళా హాస్టల్, ప్రభుత్వ పాఠశాల లో,ప్రైవేటు పాఠశాలలో,గణతంత్ర వేడుకల సందర్భంగా జాతీయ జెండా ను ఆవిష్కరించి ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బయ్యారం ఫారెస్ట్ రేంజర్ సువర్చల,సిఐ రవికుమార్,తహసీల్దార్ బి.విజయ, సూపరిండెంట్ దైవాధీనం,ఎస్ఐ తిరుపతి, వ్యవసాయ అధికారి రాంజీ,,హాస్టల్ వార్డెన్ రాజ్యలక్ష్మి,,శ్రీధర్,అలీ,ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు,జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు,కపిల్, షేక్.జిలాని, సతీష్ ,వినయ్, ప్రకాష్, సతీష్, సందీప్, వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

## 76వ గణతంత్ర దినోత్సవం ను ఘనంగా జరుపుకున్న టీఎన్జీవోస్.

### జాతీయ జెండా ఎగరవేసిన టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 26,( నిజం న్యూస్).మానుకోట పట్టణంలోని టీఎన్జీవోస్ భవనం నందు జిల్లా అధ్యక్షులు వడ్డెబోయిన శ్రీనివాస్ 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎంతోమంది త్యాగాల ఫలితం ఈ గణతంత్ర వేడుకలనుజరుపుకుంటున్నాం అని అన్నారు. అదేవిధంగా వారు చూపిన బాటలో అందరూ పయనించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఏసీ మెంబర్ నాగ బ్రహ్మచారి, జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ డిప్యూటీ తాసిల్దార్ నాగరాజు, టీజీ ఓఎస్ నాయకుడు చెన్నారెడ్డి, శ్రీనివాస్ అలాగే వివిధ శాఖల ఉద్యోగులు రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రజా అవసరాలకు అనుగుణంగా సంక్షేమాలు...

**- ఒక్కొక్కటిగా ప్రజల్లోకి తీసుకెళ్తాం**

**- ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా. జాటోతు రాంచంద్రునాయక్**



డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ జనవరి 26 నిజం న్యూస్ కాంగ్రెస్ అంటనే నమ్మకమని, పేద బడుగు బలహీన వర్గాల కోసం నాటి నుంచి నేటి వరకు ప్రత్యేక చట్టాలు రూపొందిస్తూ వారి అభ్యున్నతికి పాటు పాడుతున్న పార్టీ కాంగ్రెస్ అని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డా. జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. ప్రజా పాలనలో భాగంగా ఆదివారం ప్రభుత్వం అందిస్తున్న నాలుగు సంక్షేమ పథకాల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మరిపెడ మండల కేంద్రంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహం వద్ద కాంగ్రెస్ శ్రేణులు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చిత్ర పటాలకు క్షీరాభిషేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డా. జాటోతు రాంచంద్రునాయక్ ముఖ్యఅతిథిగా హాజరై క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవినాయక్, మైనార్టీ నాయకులు షేక్ అఫ్జల్, మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్, మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష, మండల నాయకులు కోట వెంకట్ రెడ్డి, కొంపెల్లి సురేందర్ రెడ్డి, పెండ్లి శ్రీనివాస్ రెడ్డి, మెంచు అశోక్, గుండగాని వెంకన్న, సోమన్న, షేక్ యాకుబ్ పాషా, యూత్ అధ్యక్షుడు నరేష్, సర్వర్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన ప్రధానోపాధ్యాయులు



వేలేరు జనవరి 26(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేరు మండల పరిధిలో గ్రామం కన్నారం శివారు ఇచ్చులపల్లి ప్రాథమిక పాఠశాల లో ఈరోజు ఆదివారం రోజున గణతంత్ర దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయులు వినయ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం, మాజీ స్కూల్ మేనేజ్మెంట్ చైర్మన్ వేల్పుల రవి, మాట్లాడుతూ ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు , గత సంవత్సరం కాలం నుండి, దాతలు పిల్లలకు బహుమతులు ఇస్తున్నారు, ఈ సందర్భంగా కొలుగూరి రాజు పిల్లలకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్స్, పంపించారు. మాజీ వార్డ్ నెంబర్ కొలుగురి లింగయ్య చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. దాతలు ముందుకు రావాలని మన పాఠశాలను కాపాడుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో, అంగన్వాడి కార్యకర్త ఏం నిర్మల, కే మధునమ్మ,ఆశ ఎం మణెమ్మ , దుర్గయ్య, వీరస్వామి, శ్రీధర్, నరేష్, క్రాంతి కుమార్, రమేష్ , ప్రభు దాస్,కొమురమ్మ, స్వరూప, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఎగరవేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 26,( నిజం న్యూస్).మహబూబాబాద్జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో జాతీయ జెండాను ఎగురవేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.జిల్లా ప్రగతి వివరాల నివేదికను వివరించిన కలెక్టర్.పోలిసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు. జిల్లా లోని ఎన్టీఆర్ స్టేడియం లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. వేడుకలలో భాగంగా మహబూబాబాద్ జిల్లా కలెక్టర్, ఎస్పీ, పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా సమగ్ర ప్రగతి నివేదికను చదివి వినిపించారు. స్వాతంత్ర్య సమరయోధులను కలెక్టర్, ఎస్పీ శాలువాలతో ఘనంగా సన్మానించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ , ఎస్పీ, ఎంపీ బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తిలకించారు. అనంతరం జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులకు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు ప్రశంసా పత్రాలను కలెక్టర్, ఎస్పీ అందజేసి అభినందనలు తెలియజేశారు. స్టేడియంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ ను కలెక్టర్, ఎస్పీ సందర్శించారు. అంతకు ముందు జిల్లా కలెక్టరేట్ లో జాతీయ జెండా ను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఎగురవేసారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె.వీరబ్రహ్మాచారి, జిల్లా అధికారులు, ఇతర అధికారులు, ఉద్యోగులు, స్వాతంత్ర్య సమరయోధులు, కవులు, కళాకారులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# టిడిపి సీనియర్ నాయకులు తోడేటి ప్రసాద్

**- ఆకస్మిక మరణం మండల టిడిపి దిగ్భ్రాంతి.**



గార్ల, జనవరి 26, నిజం న్యూస్:–టిడిపి ఆవిర్భావం నుండి పార్టీలో నిర్మహ మాటంగా, నిక్కచ్చిగా, పనిచేసిన టిడిపి పార్టీ అభివృద్ధికి కొరకు పాటుపడినటు వంటి సీనియర్ నాయకులు తోడేటి ప్రసాద్ (53) గార్ల అపస్మారంకంగా బ్రెయిన్ స్ట్రోక్ రావడం వలన హైదరాబాద్ హాస్పిటల్ లో మరణించడం గార్ల మండల టిడిపి పార్టీ మండల కమిటీ తరఫున మండల అధ్యక్షులు ఎలమారెడ్డి కృష్ణారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తపరిచారు.ఆదివారం నాడు టిడిపి మండల కమిటీ తరఫున టిడిపి జెండా పార్థివ దేహం పై కప్పినారు. ప్రసాద్ మృతి పార్టీకి తీరని లోటని కృష్ణారెడ్డి తెలిపారు. వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కత్తి సత్యం గౌడ్, దశరద్ పి, రమేష్ కత్తి యాదగిరి గౌడ్ బిచ్చ కాసింబి యాకూబ్ సంతు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# ఘనంగా గణతంత్ర వేడకలు...

**- ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరించిన అధికారులు**

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ జనవరి 26 నిజం న్యూస్ మరిపెడ మండల వ్యాప్తంగా 76వ గణతంత్ర వేడుకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో ఉదయాన్నే జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ డి. సైదులు, స్పెషల్ అధికారి కిరణ్, మునిసిపల్ కార్యాలయంలో కమిషనర్ కే. నరేష్ రెడ్డి, పోలీస్ స్టేషన్ లో సీఐ రాజ్ కుమార్ గౌడ్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో విజయ, వ్యవసాయ కార్యాలయంలో ఏడీఏ విజయ్ చంద్ర, ఏవో వీరాసింగ్, పీఏసీఎస్ కార్యాలయంలో డీసీసీబీ డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మెన్ చాపల యాదగిరి రెడ్డి, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో ఎల్లమ్మ, విద్యుత్ సబ్ స్టేషన్ లో ఏఈ పావని, పలు కార్యాలయాల్లో జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో విద్యార్తులకు తహసీల్దార్ సైదులు నోట్ పుస్తకాలు అందించగా, సీనీయర్ జర్నలిస్టు శ్రీరంగం శ్రీనివాస్, మరిపెడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు



ఎండీ రియాజ్ పాషా విద్యార్థులకు అందించారు. ఆయా కార్యక్రమాల్లో మునిసిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ గుగులోత్ సింధూర రవి నాయక్, వైస్ చైర్మెన్ బుచ్చి రెడ్డి, కౌన్సిలర్లు వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, శ్రీను, రేఖ లతితా వెంకటేశ్వర్లు, భద్రయ్య, పానుగోతు సుజాతా వెంకన్న, బోడ పద్మ కోటేష్, ఊరుగొండ శ్రీను, బానోతు కిషన్, బోడ హతిరాం, ఎడెల్లి పరశురాములు, భిక్షం, గంధసిరి ఉపేంద్ర



లింగమూర్తి, కౌసల్య గణేష్, కో ఆప్షన్లు ఉప్పల నాగేశ్వర్ రావు, షేక్ మక్సూద్, దేవరశెట్టి శ్రీలత లక్ష్మినారయణ, షేక్ ఖైరుణ్ హుస్సేన్, మునిసిపల్ సిబ్బంది, తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ శరత్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీవో సోమ్లా నాయక్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అవార్డుల ప్రధానం - దిశా నిర్దేశం..



స్టేట్ బ్యూరో, జనవరి 26, (నిజం న్యూస్)76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి, గూడూరు స్టేషన్ సిఐ ఎన్ బిక్షపతి, హెడ్ కానిస్టేబుల్ పి.బుచ్చయ్య, కానిస్టేబుల్ కె సుధాకర్ లను అవార్డులకు ఎంపిక చేయగా వాటిని వరంగల్ డిప్యూటీ కమిషనర్ జి అంజన్ రావు , సిఐ ఎన్ బిక్షపతి, హెడ్ కానిస్టేబుల్ పి.బుచ్చయ్య, కానిస్టేబుల్ కె సుధాకర్ లకు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ , అంజన్ రావు మాట్లాడుతూ, ఒకే స్టేషన్ నుంచి ముగ్గురు రాష్ట్ర ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి, అవార్డుకు ఎంపిక కావటం అభినందనీయమని ప్రశంసించారు.అలాగే ప్రస్తుతం నడుస్తున్నటువంటి గుడుంబా నిర్మూలన స్పెషల్ డ్రైవ్ లో చాలా యాక్టివ్ గా పని చేయాలని, పనిచేసి గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నాటు సారాయిని పూర్తిగా నిర్మూలించాలని దిశ నిర్దేశం చేయడం జరిగింది.

# తల్పునూర్ పాఠశాలకు విరాళం ఇచ్చిన ఇంద్రారెడ్డిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు గ్రామస్తులు

రేవల్లి మండల రిపోర్టర్ 26 (నిజం చెపుతాం) రేవల్లి మండలం తల్పునూర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరైన వసతులు లేక విద్యార్థులు ఉపాధ్యాయులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మన ఊరు మనబడి తరపున పాఠశాల భవనం ఏర్పాటు చేసినప్పటికీ, భవనం ఇంకా పూర్తి కాలేదు. అందువల్ల విద్యార్థులకు సరైన బ్లాక్ బోర్డులు, తాగడానికి మంచినీరు, తరగతి గదులలో విద్యార్థులు కూర్చోవడానికి బెంచీలు అదేవిధంగా పాఠశాల రక్షణ కొరకై సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అలివేలు గ్రామస్తులను, ప్రజాప్రతినిధులను అడిగారు. ఇదే గ్రామానికి చెందిన ఇంద్రారెడ్డి విషయం తెలుసుకొని నాలుగు లక్షల రూపాయలు విరాళంగా ఇచ్చి వారికి కావలసిన సదుపాయాలను అన్నిటిని సమకూర్చారు.అంతటి ఉన్నతమైన వ్యక్తిని గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అలివేలు మిగతా ఉపాధ్యాయ సిబ్బంది తల్పునూర్ గ్రామస్తులు పాఠశాల సిబ్బంది, 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వారిని పాఠశాల దగ్గరికి ఆహ్వానించి సన్మానించారు. పాఠశాల అభివృద్ధికి తోడ్పడినందుకు ఇంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ నేను మొదటి సారి సందర్శించిన సమయంలో పాఠశాలలో కనీస వసతులు లేకపోవడంతో చలిచిపోయి తాను చిన్న వయసులో ఓనమాలు ధిద్దుకున్న గ్రామ పాఠశాల ఋణం తీర్చుకునే సమయం వచ్చిందని గ్రహించానని, ప్రధాన ఉపాధ్యాయురాలు సలహా మేరకు పాఠశాలకు గేటు, సీసీ కెమెరాలు, విద్యార్థులకు బెంచీలు, త్రాగునీటి కోసం ఫిల్టర్ ప్లాంట్, బ్లాక్ బోర్డులు, అవసరమని తెలుసుకుని ఉపాధ్యాయ బృందం కోరినవన్నీ పాఠశాలకు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నానని విద్యార్థుల భవిష్యత్తుకై సహాయం అందజేస్తామని అన్నారు. అదేవిధంగా పాఠశాల అభివృద్ధికి తోడ్పడుతున్న మన ఊరి మనబడి సభ్యులను మరియు వివిధ సంఘాల అధ్యక్షులను ఉపాధ్యాయులు సన్మానించారు. పాఠశాల విద్యార్థులు దేశభక్తి గేయాలకు నృత్యాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అలివేలు, పాఠశాల సిబ్బంది, ఇంద్రారెడ్డి దంపతులు, అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు సాయిలీల, మన ఊరు మనబడి సంస్థ సభ్యులు



ఉత్తమ్ రెడ్డి, శైలజ, సంతోష్, రాజభాస్కర్ రెడ్డి, నందు, కృష్ణారెడ్డి, మత్స్యశాఖ సంఘం అధ్యక్షులు కాశన్న, చైతన్య యువజన సంఘం అధ్యక్షులు సురేష్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మధు, గ్రామస్తులు, విద్యార్థులు వివిధ స్థాయిలలో గల ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు

# క్యాంపు కార్యాలయం పై జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 26 (నిజం చెపుతాం)76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా వనపర్తి క్యాంపు కార్యాలయం పై శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన వనపర్తి నియోజకవర్గం ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.వనపర్తి నియోజకవర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు తాను ఎల్లవేళలా కృషి చేస్తానని,సర్వసత్తాహక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగం అమలైన నేటి నుంచే పరిపాలన వ్యవస్థ ఏర్పడిందని, వార్డు సభ్యులు నుంచి రాష్ట్రపతి వరకు వారి విధివిధానాలను సూచించే భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు గౌరవించాలని ఎమ్మెల్యే సూచించారు.

# జిల్లా పోలీసు కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 26 (నిజం చెపుతాం)శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీసులు పనిచేయాలి.స్వాతంత్ర్య సమరయోధులు, పోలీసు అమరవీరుల త్యాగాలను అందరూ స్మరించుకోవాలి.జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు సిబ్బందికి 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు జిల్లా ఎస్పీజిల్లా పోలీసు కార్యాలయంలో ఆదివారం ఉదయం 8:30 గంటలకు జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్ సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. పోలీసు అధికారులకు సిబ్బందకి, ప్రజలందరికీ 76వ గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.పోలీసుఉద్యోగం రావడం అదృష్టంగా భావించి సక్రమంగా విధులు నిర్వహించి, ప్రజల ఆదరాభిమానాలు పొందాలని సూచించారు. ప్రజల్లో పోలీసు అధికారులు సిబ్బంది మమేకమై విధులు నిర్వహించినప్పుడే, ప్రజలకు ఎప్పుడూ గుర్తుండిపోతుందని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అతిపెద్ద భారత రాజ్యాంగాన్ని రచించి భారతదేశానికి దిశా నిర్దేశం చేశారు, రాజ్యాంగం ప్రకారం ప్రతి ఒక్కరు విధులు నిర్వహిస్తున్నారు. ఎందరో త్యాగధనుల ఫలితం గణతంత్ర దినోత్సవం వారిని ఎప్పుడూ మనం స్మరిస్తూ ఉండాలి, వారి త్యాగఫలం ద్వారా మనం ఈరోజు ఎంత స్వేచ్ఛగా స్వతంత్రంగా జీవిస్తున్నామని తెలిపినారు. ప్రజలకు రాజ్యాంగం కల్పించిన చట్టం ప్రకారం ప్రజలకు నీతి నిజాయితీతో పారదర్శకతతో ధనిక పేద తేడా లేకుండా ప్రజలందరినీ సమానంగా చూసి పనిచేసి ప్రజల్లో మంచి పేరు ప్రఖ్యాతులు సాధించినప్పుడే ఈ మానవ జన్మకు సార్థకత





ఉంటుందని తెలిపినారు. పోలీసులు నిరంతరం శాంతిభద్రతలు కాపాడటంలో ఎంతో శ్రమించి ప్రజల ధన, మాన ప్రాణాలను కాపాడటంలో తమ ప్రాణాలను పణంగా పెట్టి ఎందరో వీర జవాన్లు ఉగ్రవాదులు, తీవ్రవాదులు మరియు ఇతర సంఘ విద్రోహ శక్తులతో పోరాడి వారి ప్రాణాలను త్యాగం చేసినారు. తెలంగాణ పోలీసులు దేశంలోనే అత్యున్నత ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్న పోలీసు వ్యవస్థగా పేరు పొందినది అన్నారు.జిల్లాపోలీసు ఆధ్వర్యంలో వనపర్తి జిల్లాలో ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టి ప్రజల ఆదరాభిమానాలు చూరగొనడం జరుగుతుంది. ప్రతి గ్రామానికి గ్రామ పోలీసు అధికారిని నియమించి పరిష్కరించదగిన చిన్న చిన్న సమస్యలను గుర్తించి గ్రామములోనే ప్రజల సహకారంతో పరిష్కరిస్తున్నామని తెలిపారు.గంజాయి ఇతర డ్రగ్స్ మత్తు పదార్థాల రహిత జిల్లాగా చేయడానికి ప్రణాళికలు రూపొందించడం జరిగిందిఅసాంఘిక కార్యక్రమాలు నిర్వహించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని శాంతి భద్రతలకు పెద్దపీట వేయడం జరుగుతుంది.వనపర్తి జిల్లాలో గ్రామాలలో మున్సిపాలిటీలలో నేను సైతం, కమ్యూనిటీ ద్వారా ప్రజల, ప్రజాప్రతినిధుల, వ్యాపారస్తుల, సహకారంతో 720 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు ఎక్కడైనా పనిచేయకపోతే వెంటనే మరమ్మతులు చేయడానికి ప్రజలు ప్రజాప్రతినిధులు వ్యాపారస్తులు సహకరించాలని సూచించారు.ఈ జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా సాయుధ దళ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, జిల్లా పోలీస్ కార్యాలయం ఏఓ, సునందన, వనపర్తి సిఐ కృష్ణయ్య రిజర్వే ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, పోలీస్ అధికారులు సిబ్బంది, పోలీస్ కార్యాలయ సిబ్బంది మరియు ఎఆర్ హెడ్ క్వార్టర్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు



గోపాల్పేట మండల రిపోర్టర్ తేదీ 26 ఆదివారం (నిజం చెబుతాం)ఈ రోజు గోపాల్పేట మండల కేంద్రంలో మహనీయుల విగ్రహాల దగ్గర అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాసులు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మరియు గ్రామ పెద్దలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది

# జిల్లాలో అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాల లబ్ధి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 26 (నిజం చెపుతాం) ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై జాతీయ పతాకాన్ని ఎగురవేసి, జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం, పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి, వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభి వృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతిపై ఉపన్యసించారు. అనంతరం స్వాతంత్ర సమరయోధురాలు సీతమ్మను శాలువా తో సత్కరించారు.వేదికపై జిల్లా ఎస్పీ గిరిధర్ రావుల, స్థానిక శాసనసభ్యులు తుడి మేఘా రెడ్డి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వివిధ పాఠశాలల విద్యార్థుల దేశభక్తి నృత్య సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అదేవిధంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శకటాల ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. అదేవిధంగా, వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్సును కలెక్టర్ తిలకించారు. ప్రభుత్వ విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు సిబ్బందికి కలెక్టర్, అదనపు కలెక్టర్లు, శాసనసభ్యులు ద్వారా ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లాలోని 2646 మహిళా సంఘాలకు, బ్యాంకు లింకేజీ రుణాల రూ. 246 కోట్ల చెక్కును కలెక్టర్ అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ఆడబిడ్డలను మహాలక్ష్మిలను చేయాలనే ఉద్దేశంతో చేపట్టిన కార్యక్రమం “మహాలక్ష్మి పథకం” అని ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ఏ ప్రాంతానికైనా ఆర్టిసి పల్లెవెలుగు మరియు ఎక్స్ ప్రెస్ బస్సులలో మహిళలు మరియు ట్రాన్స్ జెండర్ లకు 9 డిశంబర్, 2023 నుండి ఏదైనా ప్రభుత్వ గుర్తింపుకార్డు చూపి ఉచితంగా ప్రయాణం చేసే వీలు కల్పించడం జరిగిందన్నారు.



## వినూత్న ఆవిష్కరణలపై దృష్టి సారించాలి



**- వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 26 (నిజం చెపుతాం)76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి.మారుతున్న కాలానుగుణంగా యువత వినూత్న ఆవిష్కరణలపై దృష్టి సారించి ముందుకు సాగాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.వనపర్తి పట్టణంలోని పాలిటెక్నికల్ మైదానంలో నిర్వహించిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని ఆయన జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు.ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలను వారు శాలువాలతో పూలమాలతో గౌరవంగా సత్కరించారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలను తిలకించి విద్యార్థులను అభినందించారు.అనంతరం ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ అధికారులకు ప్రశంసా పత్రాల అందించి సత్కరించారు.పలు శాఖల తరఫున రూపొందించిన శకట ఆల ప్రదర్శనను వారు తిలకించారు.మైదానంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించి వారు ప్రదర్శించిన వినూత్న ఉత్పత్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా ఆధునిక ఉత్పత్తులను తయారు చేయాలని ఎమ్మెల్యే వారికి సూచించారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్,మున్సిపల్ చైర్మన్ ,వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొమ్ము చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వాటర్ బాటిల్స్ పంపిణీ

**- కొమ్ము వెంకటేష్**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 26 (నిజం చెపుతాం)కొమ్ము చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కొమ్ము చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వనపర్తి డిస్ట్రిక్ట్ అబ్బాయి పెల్లి విలేజ్ లో తాండ దగ్గర స్కూల్లో ఈరోజు పిల్లలకు వాటర్ బాటిల్స్ డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ టీచర్ ఎంతో సంతోషిస్తూ ఎక్క ఎక్కడొఉన్న తండా స్కూల్లో వచ్చి పిల్లల విషయంలో మీరు వాటర్ బాటిల్స్ పంచడం మాకు చాలా సంతోషంగా ఉందని వాళ్ళ యొక్క అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం జరిగింది పిల్లలు కూడా చాలా సంతోషంగా ఉన్నారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ వెంకటేష్ బి ప్రతాపరెడ్డి బంకల రవీ సిద్దు రామ్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ టీచర్ ఎంతో సంతోషిస్తూ ఎక్క ఎక్కడొఉన్న తండా స్కూల్లో వచ్చి పిల్లల విషయంలో మీరు వాటర్ బాటిల్స్ పంచడం మాకు చాలా సంతోషంగా ఉందని వాళ్ళ యొక్క అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం జరిగింది పిల్లలు కూడా చాలా సంతోషంగా ఉన్నారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ వెంకటేష్ బి ప్రతాపరెడ్డి బంకల రవీ సిద్దు రామ్ రెడ్డి పాల్గొనడం జరిగింది

## వెల్దండ రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షునిగా నకిరేకంటి శ్రీనివాస్ ఏకగ్రీవ ఎన్నిక...



వెల్దండ జనవరి 26 (నిజం చెప్పుతాం) వెల్దండ మండలం కేంద్రంలో రిక్రియేషన్ క్లబ్ నూతన కార్యవర్గ అధ్యక్షునిగా నకిరేకంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఎన్నం రమణారెడ్డి, ఉపాధ్యక్షుడిగా, ఎన్నం శ్రీనివాస్ రెడ్డి, ఆర్థిక కార్యదర్శిగా ఆలంపల్లి భరతయ్య, క్రీడా కార్యదర్శిగా అమరేందర్ యాదవ్, సంస్కృతి కార్యదర్శిగా శిశుపాల్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భూపతి రెడ్డి బచ్చు రామకృష్ణ మరియు ఎన్నికకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## చిన్ననాటి స్కూలుకు సేవ చేయడం గొప్ప అవకాశం

**- మాజీ కౌన్సిలర్, ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 26 (నిజం చెపుతాం) తెలుగు వాడ స్కూల్లో గణతంత్ర వేడుకలు ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిపి ఘనంగా జరుపుకున్న ఐక్యవేదిక సభ్యులు. ఈరోజు ఉదయం మున్సిపాలిటీలో జెండా వందనం తర్వాత తెలుగు వాడ హైస్కూల్లో డెబ్బై ఆరవ గణతంత్ర దినోత్సవాలలో పాల్గొని ఘనంగా జెండా ఉత్సవాలు స్కూలు ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిపి జరిపిన ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్తగోల్ల శంకర్, బీసీ సంఘం నాయకులు గౌని కాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, పెండెం నాగన్న, శరత్ చంద్ర, వెంకటేష్ తదితరులు విద్యార్థులకు వారి నైపుణ్యాలలో తెచ్చుకున్న బహుమతులను ప్రధానం చేశారు.ఈ సందర్భంగా వారు ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ కు ఘనంగా సన్మానం చేశారు. హెచ్ఎం రమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామీణ రోడ్లకు మహార్దశ... రూ "40 కోట్లు" మంజూరు చేసిన తెలంగాణ సర్కార్

**- వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 26 (నిజం చెపుతాం)జీవో నెంబర్59 ప్రకారం 25 కోట్లు ఎం ఆర్ ఆర్ గ్రాంట్స్,జీవో నెంబర్651 ప్రకారం 15 కోట్లు సి ఆర్ ఆర్ గ్రాంట్స్.మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం.ఈ నిధుల మంజూరీకి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, పంచాయతీరాజ్ శాఖ మాత్యులు సీతక్క కి, జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు దామోదర రాజనర్సింహకి,జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు కి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవికి కృతజ్ఞతలు తెలియజేసిన వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి.వనపర్తి నియోజకవర్గ పరిధిలోని గ్రామీణ రహదారులను బలోపేతం చేసుకునేందుకు తెలంగాణ సర్కార్ "40 కోట్ల" రూపాయల నిధులను మంజూరు చేసినట్లు వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.నూతనంగా గ్రామీణ రహదారుల నిర్మాణం కోసం,గ్రామీణ రహదారుల బలోపేతం కోసం.ఈ నిధులను మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.గత పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో పల్లె రహదారులు నిర్వీర్యం



అయిపోయాయని దేశ ప్రగతికి పల్లెలు పట్టుకొమ్మలని చెప్పే నాయకులు వారి సొంత లాభం చూసుకున్నారే తప్ప పల్లెలను పట్టుచుకోలేదని ఎమ్మెల్యే విమర్శించారు.నేటి ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పల్లెకు పక్కా రోడ్డు నిర్మించి పల్లె ప్రజల రవాణా సౌకర్యార్థం కావలసిన అన్ని ఏర్పాట్లు చేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఈ నిధులు మంజూరీకి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# గ్రామ గ్రామాన ఇందిరమ్మ పథకాల పండుగ...

గోపాల్పేట మండలం రిపోర్టర్ తేదీ 26 ఆదివారం (నిజం చెబుదాం)కనీవిని ఎరుగని రీతిలో వందలాదిగా ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల పంపిణిపదేళ్ల పాలనలో 10 ఇల్లు నిర్మించిన దాఖలాల్ లేవులబ్ధిదారులకు ప్రోసిడింగ్స్ అందజేసిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి గారుఇందిరమ్మ రాజ్యంలో నేడు గ్రామ గ్రామాన ఇందిరమ్మ పథకాల పండుగ కొనసాగుతోందని, ఒక్కో గ్రామంలో వందలాదిగా ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డుల పంపిణీ జరుగుతోందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారుజనవరి 26వ తేదీ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు గ్యారెంటీ లైన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా వనపర్తి మండలం అప్పాయిపల్లి, గోపాల్పేట మండలం చెన్నూరు, ఏదుల మండలం చీర్కపల్లి, రేవల్లి మండలం తలుపునూరు గ్రామాలలోని లబ్ధిదారులకు ఆయన ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పది ఏళ్ల %దీ=వా% పాలనలో పల్లె ప్రాంతాల్లో ఎలాంటి ప్రభుత్వ పథకాలు అమలు కాలేదని, నేడు ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారుఈ సందర్భంగా అప్పయిపల్లి గ్రామానికి చెందిన 148 ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు, చెన్నూరు గ్రామంలో 23 మంది ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు, చీర్కపల్లి గ్రామంలో 41 మంది ఇందిరమ్మ లబ్ధిదారులకు, తలుపునూరు గ్రామంలో 128 మంది ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు ఓకే రోజు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన ప్రొసిడింగ్ పత్రాలను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారుగ్రామాలలో అర్హత గల ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు, అవుతాయని, అదేవిధంగా సాగుకు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా అందుతుందని, భూమిలేని నిరుపేదలైన రైతు కూలీలకు సైతం కాంగ్రెస్ ప్రభుత్వం 12,000 రూపాయల ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరున అందిస్తోందని ఎమ్మెల్యే తెలిపారుఅర్హులైన వారికి ఇందిరమ్మ పథకాలు అందలేదని నిరాశ చెందరాదని ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందుతాయని ఎమ్మెల్యే



పేర్కొన్నారు.అధికారులు గ్రామాలలో విచారణ చేపట్టి ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాల లబ్ధిని చేకూర్చాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారుకార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు గ్రామస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ పురస్కారం అరుదైన గౌరవం

**- డి ఎస్ మహేష్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 26 (నిజం చెపుతాం)మంద కృష్ణ కు పద్మశ్రీ పురస్కారం దక్కడం హర్షణయం,అణగారిన వర్గాల కోసం 30 ఏళ్లుగా ఉద్యమం,సామాజిక సమస్యలపై నిరంతర పోరాటం,దండోరా నుంచి ఎస్సీ వర్గీకరణ వరకు మందకృష్ణ మాదిగ పోరాటం,ఆరోగ్యశ్రీ పథకం సృష్టికర్త,మంద కృష్ణ మాదిగ న్యాయ పోరాటానికి కేంద్రం ఇచ్చిన గౌరవమిది.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ పుష్కరం దక్కింది. గణతంత్ర దినోత్సవ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మశ్రీ అవార్డుల్లో తెలంగాణలో మంద కృష్ణ మాదిగ ఒక్కరికే దక్కింది. మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ పురస్కారం రావడం పట్ల మాజీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి డి ఎస్ మహేష్ హర్షం వ్యక్తం చేశారు. వనపర్తి జిల్లా వెలటూర్ గ్రామంలో ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా డిఎస్ మహేష్ మీడియాతో మాట్లాడుతూ... ప్రజా సేవకు పద్మశ్రీ దక్కిందని, సామాజిక సమస్యలపై 30 ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేసి, ఉద్యమంలో న్యాయబద్ధంగా పోరాటం చేసిన మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు దక్కడం సంతోషంగా ఉందని అన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం స్థాపించి ఎస్సీ వర్గీకరణ కోసం సుదీర్ఘ పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. దివ్యాంగుల కోసం, వృద్ధులు , వితంతుల పింఛన్ల కోసం .. అందరి పక్షాన న్యాయబద్ధంగా పోరాటం చేశారని గుర్తు చేశారు. అనాధ పిల్లల కోసం అనేక ఉద్యమాలు చేపట్టారని తెలిపారు. సమస్యలు ఉన్నంతకాలం ఎమ్మార్పీఎస్ ఉంటుంది అనే రీతిలో ఉద్యమంలో పోరాటం చేశారని, మంద కృష్ణ మాదిగ సుధీర్ఘ న్యాయ పోరాటానికి పద్మశ్రీ పురస్కారం దక్కడం యావత్ మాదిగ జాతికి గర్వ కారణమని, మందకృష్ణ మాదిగా ఉద్యమాన్ని గుర్తించి.. కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారం ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మందకృష్ణ మాదిగ తో కలిసి ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో 14 సంవత్సరాలు రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసినందుకు సంతోషంగా




ఉందని డిఎస్ మహేష్ అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం సృష్టికర్త మందకృష్ణ మాదిగ అని మందకృష్ణ మాదిగ ముందు ముందు మరెన్నో అవార్డులు అందుకోవాలని డిఎస్ మహేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# పదేళ్ల పాలనలో 10 ఇండ్లు నిర్మించిన దాఖలు లేవు

**- కనీవిని ఎరుగని రీతిలో ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డుల పంపిణి.**

**- వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 26 (నిజం చెపుతాం)పార్టీలకతీతంగా పథకాల అమలు,పదేళ్ల పాలనలో 10 ఇల్లు నిర్మించిన దాఖలాల్ లేవు,లబ్ధిదారులకు ప్రొసిడింగ్స్ అందజేసిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి.ఇందిరమ్మ రాజ్యంలో నేడు గ్రామ గ్రామాన ఇందిరమ్మ పథకాల పండుగ కొనసాగుతోందని, ఒక్కో గ్రామంలో వందలాదిగా ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డుల పంపిణీ జరుగుతోందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.జనవరి 26వ తేదీ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు గ్యారెంటీ లైన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా వనపర్తి మండలం అప్పాయిపల్లి, గోపాల్పేట మండలం చెన్నూరు, ఏదుల మండలం చీర్కపల్లి,రేవల్లి మండలం తలుపునూరు గ్రామాలలోని లబ్ధిదారులకు ఆయన ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పది ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో పల్లె ప్రాంతాల్లో ఎలాంటి ప్రభుత్వ పథకాలు అమలు కాలేదని, నేడు ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా అప్పయిపల్లి గ్రామానికి చెందిన 148 ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు, చెన్నూరు గ్రామంలో 23 మంది ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు, చీర్కపల్లి గ్రామంలో 41 మంది ఇందిరమ్మ లబ్ధిదారులకు, తలుపునూరు గ్రామంలో 128 మంది ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు ఓకే రోజు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన ప్రొసిడింగ్ పత్రాలను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు.గ్రామాలలో అర్హత గల ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు, అవుతాయని, అదేవిధంగా సాగుకు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా అందుతుందని, భూమిలేని నిరుపేదలైన రైతు కూలీలకు సైతం కాంగ్రెస్ ప్రభుత్వం 12,000 రూపాయల ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరున అందిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.అర్హులైన వారికి ఇందిరమ్మ పథకాలు అందలేదని



నిరాశ చెందరాదని ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అధికారులు గ్రామాలలో విచారణ చేపట్టి ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాల లబ్ధిని చేకూర్చాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు గ్రామస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తల్పునూర్ లో ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి

రేవల్లి మండల రిపోర్టర్ 26 (నిజం చెపుతాం) రేవల్లి మండలం తల్పునూర్ గ్రామంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొని గ్రామ ప్రజలకు 76 వ గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తూడుకుర్తి గ్రామం నుండి తల్పునూర్ మరియు రేవల్లి వరకు జీవో నెంబర్ 59 తో 5 కోట్ల 60 లక్షల రూపాయలతొ బీటీ రోడ్డు మంజూరు అయ్యిందన్నారు. 6ఏ కేనాల్ నుండి 1500 ఎకరాలకు సాగునీరు అందించేందుకు నిధులు మంజూరు చేయిస్తానన్నారు. ఎన్నికల సమయంలో మాట ఇచ్చినవిధంగా తల్పునూరు గ్రామాన్ని నాగర్ కర్నూల్ జిల్లాలో కలిపేందుకు నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి తో మాట్లాడి గ్రామాన్ని నాగర్ కర్నూలు జిల్లాలో విలీనం చేస్తానని చెప్పారు. గ్రామంలో 128 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు పత్రాలు, 103 కొత్త రేషన్ కార్డుల మంజూరు పత్రాలు మరియు భూమిలేని నిరుపేదలకు 9 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మాంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రేవల్లి మండల ఎమ్మార్వో లక్ష్మీదేవి, మండల ఎంపీడీవో నరసింహారెడ్డి , గ్రామపంచాయతీ సెక్రటరీ రమేష్, మండల స్థాయి అధికారులు, రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు, ఉమ్మడి మండల ఇన్చార్జి సత్యశిలారెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి.నరసింహ, యాదయ్య, గోవర్ధన్, పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## పథకాల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ



జనవరి 26 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధిపుణ్యపురం-వైరావైరా మండలం పుణ్యపురం గ్రామం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు ఇందిరమ్మ స్కీమ్స్ ను ప్రారంభించి అనంతరం హర్హులైన లబ్ధిదారులకు పథకాల అమలు పట్టాను శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ చేతుల మీదగా అందించడం జరిగిందిఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం ద్వంద వైఖరి వల్ల అర్హులైన ప్రజలకు లబ్ధి చేకూరక పొగ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి దివాలా తీయించారు అలాంటి రాష్ట్ర లో అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు ఇస్తూ రాష్ట్ర అభివృద్ధిని ఉరుకులు పెట్టించుకుంటూ సాగుతుంటే కొంతమంది టిఆర్ఎస్ నాయకులు గ్రామసభల్లో ప్రజలను రెచ్చగొట్టే గందరగోళానికి గురిచేసి ప్రజలకు లబ్ధి చేకూరకుండా చేయాలని చూస్తున్నారని మీరు ఎవరు అలాంటి వారిని నమ్మొద్దని గ్రామసభలు నిర్వహిస్తామని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రతి పథకాన్ని అందిస్తామని ఇది నిరంతర కార్యక్రమాన్ని ఎవరు అధైర్య పడద్దని ఇంకా మనం రానున్న నాలుగేళ్లలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేసుకుందామని భరోసా ఇచ్చినారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అర్హులైన లబ్ధిదారులు మరియు వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన సత్యసాయి బాబా వారి శతజయంతి ఉత్సవాలు



జనవరి 26 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధి ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ పరిధిలోని వైరా శాస్త్రా నగర్ శ్రీ సత్య సాయి వేద పాఠశాల ఆవరణలో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో భగవాన్ సత్యసాయిబాబా వారి శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు మూడవ రోజు శతజయంతి ఉత్సవాల సందర్భంగా దేవత మూర్తుల కళ్యాణ మహోత్సవాలు శివపార్వతుల కళ్యాణం మహోత్సవ కార్యక్రమాన్ని వేద పండితులు సత్యసాయి సేవా భక్తులు ఘనంగా జరిపించారు శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ హాజరై పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ మాట్లాడుతూ సత్యసాయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా దేవత మూర్తులకు కళ్యాణాలు జరిపించడం మంచి శుభప్రదమని దీని ఫలితంగా భక్తులకు మంచి శుభ ఫలితాలు అందుతాయని అన్నారు సత్యసాయి సేవకులు సేవా దృక్పథాన్ని అలవర్చుకొని పేదవారికి ఆర్థిక చేయూతనందించాలని కోరారు అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యసాయి సేవాసమితి సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## దళిత ఉద్యమ కెరటానికి పద్మశ్రీ




**- మందకృష్ణ మాదిగకి పద్మశ్రీ రావడం పట్ల హర్షం వ్యక్తం**
**- చేసిన దళిత జర్నలిస్ట్ ల ఫోరం కమిటీ**

బోనకల్, జనవరి 26. నిజం చెపుతాం:కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మ విభూషన్ పురస్కారాల్లో గత 30 సంవత్సరాల నుంచి తెలుగు రాష్ట్రాలలో సామాజిక ఉద్యమాలు చేస్తున్న ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగకి జనవరి 26న పద్మశ్రీ ప్రకటించటం పట్ల మండల దళిత జర్నలిస్టుల ఫోరం సభ్యులు దేగల వేలాది,యంగల గౌతం,మందా సత్యనందంలు హర్షం వ్యక్తం చేసి మందా కృష్ణమాదిగకు, ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన, విలేకరుల సమావేశంలో శుభాకాంక్షలు తెలిపారు.నాలుగు దశాబ్దాలుగా దళిత ఉద్యమాల్లో ముందుండి పోరాడుతు,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఏ పదవి ఆశించకుండా దళిత ఉద్యమాల్లో భాగస్వాములయ్యారనీ అన్నారు. రిజర్వేషన్లలో మాదిగలకు సరైన వాటా అందాలంటే ఎస్సీ వర్గీకరణ ఒకటే సరైన మార్గమని డిమాండ్‌తో 1994లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్)ను స్థాపించారనీ, నాలుగు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం వందలాది కార్యక్రమాలు,పోరాటాలు చేస్తున్న కృష్ణ మాదిగ సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి పద్మశ్రీ ప్రకటించడం గమనార్హం అని అన్నారు.ఎస్సీల వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకు ఉందని, ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో మంద కృష్ణ మాదిగ పోరాటం విజయానికి చేరువైందనీ వారు అన్నారు.భవిష్యత్తులో క్రిష్ణ మాదిగ మరిన్ని అవార్డులు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటునట్లు వారు మీడియా సమావేశంలో తెలిపారు.

# 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు....



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ జనవరి 26 (నిజం చెపుతాం)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం పట్టణంలోని వాసవీ సురక్ష బస్టాండ్ వద్ద మణుగూరు వాసవీ క్లబ్, వాసవీ వనితా వైభవం ఆద్వర్యంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవీ క్లబ్ అధ్యక్షుడు మిట్టపల్లి శ్యామ్ జెండా ఆవిష్కరించారు. జాతీయ గీతాలను ఆలపించి రాజ్యాంగ అమలుకు దార్శనికులు చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా సుమారు 100 మంది నిరుపేదలకు, మున్సిపాలిటీ సిబ్బందికి చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... వాసవీ సురక్ష బస్టాండ్ వద్ద జరిగే కార్యక్రమాలకు పుర ప్రజలు హాజరై వాసవీ క్లబ్ సేవలను గౌరవించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు వర్తక సంఘం అధ్యక్షులు దోసపాటి నాగేశ్వరరావు, వాసవీ వనితా వైభవం అధ్యక్షురాలు బొగ్గవరపు అంజలి, కంకటాల సాయి, జోన్ ఛైర్మన్ దోసపాటీ స్వర్ణ, ఐపీసీ బండారు నరసింహారావు, వనమా రామకృష్ణ, క్లబ్ జిల్లా పీ ఆర్ ఓ కడివెండి విశ్వనాధ గుప్తా, జిల్లా జాయింట్ సెక్రటరీ చిట్టూరి శేషు బాబు, జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు చిత్తలూరి ఉమ, చిత్తలూరి రమేష్, దింటకుర్తి బ్రహ్మయ్య, కేసా రాజేంద్ర ప్రసాద్, సుగ్గల భాను, వెచ్చా చంద్ర శేఖర్, సంకా శ్రీనివాసరావు, రాధా శ్యామ్ గుప్తా, దోసపాటీ ధర్మారావు, మురహరీ, మోహన్ రావు, స్వప్న, గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ:** జనవరి 26 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్ నందు 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లువారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి నేటితో 76 ఏళ్లు అవుతున్న సందర్భంగా దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగం ద్వారా సంపూర్ణ స్వేచ్ఛ, సమానత్వం, లౌకికతత్వం, న్యాయాన్ని పూర్తి స్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగిందని పేర్కొన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గణతంత్ర దినోత్సవ సందర్భంగా నాలుగు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకు ఈరోజు ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమని,అడ్డంకులు తొలగిస్తూ అభివృద్ధి వైపు దూసుకుపోతుందని రాష్ట్రం అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలతో ముందుకెళుతోందన్నారు జాతి సమైక్యత కోసం అందరం కృషి చేయాలని కోరారు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ:** జనవరి 26 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలోని రవీంద్ర పబ్లిక్ స్కూల్లో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డ రమేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పాఠశాల ఆవరణలో గత మూడు రోజులుగా విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దొడ్డ రమేష్ మాట్లాడుతూగణతంత్ర స్ఫూర్తిని ప్రతి ఒక్కరు గౌరవించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాజ్యాంగ సృష్టికర్త అంబేద్కర్ స్ఫూర్తితో దేశ ఐక్యతను చాటుతూ ప్రతి ఒక్కరు గణతంత్ర వేడుకలను జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోడెపుడి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

**బోనకల్, జనవరి 26 .నిజం చెపుతాం** :మండల కేంద్రంలో గల ప్రభుత్వ కార్యాలయాల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రూరావత్ రమాదేవి జండా ఎగరవేయగ, తాసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ అనిశెట్టి



పున్నం చందర్ జెండా ఎగరవేశారు.స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై కడగంట్ల మధుబాబు, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ స్రవంతి, విద్యుత్ కార్యాలయంలో ఏ ఈ నందిపాటి మనోహర్,ఇరిగేషన్ కార్యాలయంలో డిఈ తమ్మారపు వెంకటేశ్వర్లు,స్త్రీ శక్తి భవన్ లో ఏపీఎం కట్టా సురేంద్ర బాబు జండా ఎగురవేశారు.ఈ సందర్భంగా తహసీల్దార్, ఎస్సై, ఎంపీడీవో లు మాట్లాడుతూ భారత దేశానికి రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు మాత్రమే కాదు.దేశం సర్వసత్తాక సార్వభౌమత్వ దేశంగా మారిన రోజు కూడా, ఇదో చరిత్రాత్మక ఘట్టం భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతదేశ పౌరులుగా ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా, ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా నడుచుకోవాలని ఆకాంక్షిస్తూ ( ప ˇ జ ల ం ద ˇ రి క " 76వ" గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి వీ వి ఎస్ శాస్త్రి, గిరిధావర్ లు, గూగులోత్ లక్ష్మణ్, రమాదేవి, ఏపీఎం కృష్ణకుమారి. పోలీస్ శాఖ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ:** జనవరి 26 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం : సీతారామపురం గ్రామపంచాయతీ పరిధిలో 76 వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ నేపథ్యంలో గ్రామపంచాయతీ అధికారి ఎం.సంధ్య జాతీయ పతాకావిష్కరణ చేసిన అనంతరం,ఆ నాటి దేశ ద్రోహుల పట్ల విముక్తి కలిగేందుకు స్వతంత్రం కోసం సమరయోధులు అశువులు బాశారుని వారిని గుర్తు చేసుకున్నారు,ఆ పిదప రాజ్యాంగన్ని ఏ విధంగా ఏర్పాటు చేసుకున్నామో తెలుపుట జరిగిందిఈ వేడుకలో గ్రామ పంచాయితీ గుమాస్తా సిహెచ్ సోమరాజు,సమ్మయ్య, మాజీ సర్పంచ్ కందుల వెంకన్న,పిచ్చయ్య , దిలీప్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవాన్ని పండుగ వాతావరణం లో జరుపుకున్న భారతదేశ ప్రజలు ప్రభుత్వాలు

బ్రిటిష్ పరిపాలన నుండి విముక్తి పొందిన ప్రజాస్వామ్య భారతదేశంజనవరి 26 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధిబ్రిటీష్ పరిపాలన నుంచి విముక్తి పొందిన తరువాత భారత పౌరులందరినీ ఒక ప్రజాస్వామ్య వ్యవస్థలో నడిపించడానికి,స్వాతంత్ర్య పోరాట ఆశయాలను నెరవేర్చడానికి,రాజ్యాంగ పరిషత్తును ఏర్పాటు చేసి, ప్రపంచం లోనే అతి పెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని రూపొందించారు ఇది జనవరి 26, 1950 నుంచి అమలులోకి వచ్చింది ఆనాటి నుంచి గణతంత్ర దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వచ్చిందిగణతంత్ర దినోత్సవ ప్రత్యేకత ఏంటని ఈ తరం వారిని అడిగితే వారికి ఈ రోజు ఒక పబ్లిక్ హాలిడే కుటుంబంతో స్నేహితులతో సరదాగా గడిపే ఒక సెలవు రోజు అంతకు మించి వారి కేమి తెలియదు ఈ జాతీయ సెలవు రోజున ఎంత మంది స్వాతంత్ర సమర యోధులను స్మరించు కుంటారంటే సమాధానం ఉండదు దేశ స్వాతంత్రం మీద నేటి యువతకి ఎంత అవగాహన ఉందివాస్తవానికి భారత రాజ్యాంగాన్ని 1949 నవంబరు 26నే ఆమోదించారు దీనిని అమలు చేసే తేదీకి ఒక ప్రాముఖ్యత ఉండాలనే ఉద్దేశంతో రెండు నెలలు వేచి త్రివర్ణ పతాకం ఎగురవేసి భారతీయుల స్వాతంత్ర సంకల్పాన్ని బ్రిటిషర్లకు గట్టిగా వినిపించారు అంతటి చారిత్రక ప్రాధాన్యం ఉన్న తేదీకి చిరస్థాయి కల్పించాలన్న సదుద్దేశంతో నవ భారత నిర్మాతలు రాజ్యాంగ రచన 1949లో పూర్తయినా,మరో రెండు నెలలు ఆగి 1950 జనవరి 26 నుంచి దానిని అమల్లోకి తెచ్చారుఇది మనమందరం గుర్తుంచుకోవాలిఏడాదికోసారి వేడుకలు జరుపుకొని మర్చిపోవడం కాదు గణతంత్ర దినోత్సవం అంటే ఏమిటి? ఎందుకు జరుపుకుంటున్నాం? రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కులు ఏంటి? బాధ్యతలు ఏంటి? అనే విషయాలు కూడా అందరూ తెలుసుకోవాలి హక్కులు కోసం పోరాడడం మాత్రమే కాదు బాధ్యతలు కూడా విస్మరించ కూడదు ఈ దేశం నాకు ఏమీ ఇవ్వలేదని పరాయి దేశాలకు పారిపోవడం కాదు ఈ దేశం కోసం మనమేం చేయగలమో చేసి చూపించాలి అప్పుడే భారత దేశం అభివృద్ధి చెందుతున్న దేశం కాకుండా అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో చేరుతుంది ముఖ్యంగా యువత ఈ బృహత్తర మైన బాధ్యత స్వీకరించాలి ఈ దేశమేగినా ఎందు కాలిడినా భరత మాత ముద్దు బిడ్డల మని మరువ కూడదు మన దేశం కోసం ఎలాంటి త్యాగమైన చేయడానికి సిద్ధంగా ఉండాలి జననీ జన్మ భూమిశ్చ!స్వర్గాదపి గరీయసి!అన్నట్లు కన్న



తల్లిని జన్మ భూమిని ఎన్నటికీ మరువ కూడదు జైహింద్!జై భారత్!

# విశిష్ట సామాజిక సేవలకు గౌరవ డాక్టరేట్ పొందిన కొదుమూరి దయాకర్ రావు

ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ ఇందిర ఆర్ట్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలోజనవరి 26 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధిభద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం లో గత 30 సంవత్సరాలుగా సామాజిక రంగంలో విశిష్టమైన సేవలు అందించినందుకు గాను భద్రాద్రి -కొత్తగూడెంజిల్లా చంద్రుగొండ మండలం,దామరచర్ల గ్రామానికి చెందిన కోదుమూరి దయాకర్ రావు కి ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్,ఇందిరా ఆర్ట్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో త్యాగరాజ గాన సభలో నిర్వహించిన సభలో డాక్టర్ మాణిక్ ప్రభు,లయన్ శ్రీరామ్ దత్త,ప్రతాప్ భీమవరపు గార్ల చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేశారు కొదుమూరు దయాకర్ రావు రాజకీయ రంగంలో ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సేవ చేస్తూనే,కళా రంగానికి సంబంధించిన కళాకారులను ప్రోత్సహించడానికి తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నందు ఈసీ మెంబర్ గా ఉండి కళాకారులను ప్రోత్సహిస్తున్నారు అదేవిధంగా వైశ్యులలోని పేదలకు,పేద విద్యార్ధులకు సహాయం చెయ్యడం జరుగుతుందిఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్,ఇందిరా ఆర్ట్ ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ ఆలూరు విల్సన్,డాక్టర్ ఎన్ ఇందిర మాట్లాడుతూ సమాజంలో వివిధ రంగాల్లో ఉత్తమ సేవలు అందించే వారిని గుర్తించి వారికి సముచిత ప్రోత్సాహాన్ని అందించడంలో భాగంగా గౌరవ డాక్టరేట్ లను,సేవా అవార్డులను ఇవ్వడం జరుగుతుందని ప్రముఖుల సలహాలు,సూచనలతో ఆయా రంగాల్లో విశిష్టమైన సేవలు అందించిన వారిని గుర్తించి గౌరవించడం, ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు గౌరవ డాక్టరేట్ సేవ అవార్డులు పొందిన వారు వారి సేవలను విస్తరించి పేద వారికి సహాయం పడడంలో మరింత కృషి చెయ్యాలని కోరారు ఈ కార్యక్రమంలో బెస్ట్ సేవా సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు బుక్కాఈశ్వరయ్య,వెంశెట్టి వెంకటేశ్వర్ రావు,ప్రముఖ సామాజిక కార్యకర్త కోటయ్య, సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ యర్రమాద కృష్ణారెడ్డి వై. హేమలత,తదితరులు పాల్గొన్నారు.



# 42 సంవత్సరాల సేవలకు దక్కిన పురస్కారం

**- జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం, సి హెచ్ ఓ**



బోనకల్, జనవరి 26. నిజం చెపుతాం:బోనకల్ మండల పరిధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో గత పది సంవత్సరాలుగా, జిల్లాలో గత 42 సంవత్సరాలుగా తమ సేవలను వైద్య ఆరోగ్య శాఖకు అందిస్తూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బోనకల్ నందు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గా పనిచేస్తున్న పెద్దినేని శ్రీనివాసరావు 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ చే ఉత్తమ సేవలకు గాను ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు, ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ నేను చేసిన సేవలకు గుర్తించి నాకు ఈ అవార్డు ప్రధాన ఉత్సవం చేయడం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలియపరిచారు, శ్రీనివాస రావు ప్రశంసా పత్రం అందుకున్నందుకు బోనకల్ డాక్టర్ స్రవంతి ,సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు

# ఫిబ్రవరి 2న జరుగు విద్యార్థి యువ గర్జన సభను జయప్రదం చేయండి

**- మాదిగ జే.ఏ.సీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్ధల తిరుమలరావు**
**- మాదిగలకు 12% రిజర్వేషన్ సాధనే లక్ష్యం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: జనవరి 26 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం మాదిగ జే.ఏ.సి.వ్యవస్థాపకులు యస్.సి.కార్పొరేషన్ మాజీ చైర్మన్ డా.పిడమర్తి రవి ద్వారానే మాదిగలకు 12% రిజర్వేషన్ సాధ్యమనియస్.సి.వర్గీకరణ చేసి,మాదిగలకు జనాభా దమాషా ప్రకారం 12% రిజర్వేషన్ కల్పించి ఈ బడ్జెట్ సమావేశాలలోనే చట్ట బద్దత కల్పించాలని ముఖ్యమంత్రి కి వినతి మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర ప్రచార కార్యదర్శి:: సిద్దెల తిరుమల రావు ఈరోజు మణుగూరులోని పి.వి.కాలనిలో జరిగిన మాదిగ జే.ఏ.సి.ముఖ్య కార్యకర్తల సమావేశంలో



మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమల రావు ముఖ్య అధితిగా పాలుగోని ప్రసంగిస్తూ మాదిగ జే.ఏ.సి.వ్యవస్థాపకులు డా.పిడమర్తి రవి గారి నాయకత్వంలో యస్.సి.వర్గీకరణలో మాదిగలకు 12%రిజర్వేషన్ సాధనే లక్ష్యంగా ఫిబ్రవరి 2న ఉస్మానియా యూనివర్సిటీలో జరుగు విద్యార్థి యువగర్జనను జయప్రదం చేయాలని కార్యకర్తలను కోరినారు.జనాభా దమాషా ప్రకారం,జిల్లాలను యూనిట్ తీసుకొని,యస్.సి.వర్గీకరణ చేయాలని ప్రభుత్వాన్ని కోరినారు.డా.పిడమర్తి రవి ద్వారానే మాదిగలకు 12% రిజర్వేషన్ సాధ్యం అని అన్నారు.ఫిబ్రవరి 2న జరుగు విద్యార్థి యువగర్జనకు అధిక సంఖ్య లో విద్యార్థులు,యువతీ,యువకులు పాలుగోని సభను జయప్రదం చేయాలని తెలిపినారు.ఈ సమావేశంలో. మాదిగ జేఏసీ మండల నాయకులు కన్నెగంటి వేణు రావులపల్లి వెంకటేశ్వర్లు డిసిసిబి డైరెక్టర్ బోయిల్ల రమణయ్య సింగరేణి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పంది గంగాధర్ మహారాజ్ మిద్దిపాక యాదగిరి ఇనుముల ప్రశాంత్ కంద ప్రశాంత తదితరులు పాలుగోన్నారు

# లయన్ ఐ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో రాయన్నపేట లో ఉచిత వైద్య శిబిరం

బోనకల్, జనవరి 26. నిజం చెపుతాం: లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ ఐ కేర్ హాస్పటల్ వైరా వారి ఉచిత కంటి వైద్య శిబిరం బోనకల్లు మండలం రాయన్నపేట గ్రామంలో ఆదివారం నిర్వహించారు. లయన్ ఐ కేర్ హాస్పిటల్ వైద్యులు ఈ ఉచిత వైద్య శిబిరంలో గ్రామ ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి పలు సూచనలు చేయడంతో పాటు అవసరం ఉన్నవారికి మందులు అందించి ఆపరేషన్ చేయవలసి వచ్చిన వారి వివరాలను నమోదు చేసుకొని ఐ కేర్ హాస్పిటల్ లో జరిగే కంటి ఆపరేషన్లకు హాజరుకావాలని సూచించారు. ఈ సందర్భంగా లయన్ ఐ కేర్ కంటి హాస్పటల్ నిర్వాహకులు ఉంద్రు శ్యామ్ బాబు ఉంద్రు వరలక్ష్మి మాట్లాడుతూ ప్రజలకు ఉచితంగా సేవలు అందించడమే లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా గ్రేట్ విజన్ క్లబ్ ధ్యేయం అన్నారు .ఎంతోమందికి కంటి పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ చేయడం జరిగిందని రాయన్నపేట గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రజలకు కంటి పరీక్షలు చేయడం జరిగిందని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉచిత క్యాంపులు ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి చంద్ర, కాంగ్రెస్ నాయకులు కార్నాటి రామకోటేశ్వరరావు, ఆర్.ఎం.పి డబ్ల్యూ ఏ టి ఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు, కొంగర పూర్ణచంద్రరావు, బొమ్మినేని నాగేశ్వరరావు, చావా నాగేశ్వరావు, పారా వెంకటేశ్వరావు, కర్నాటి స్వాతి తదితరులు పాల్గొన్నారు



# లంక మల్లారం గ్రామపంచాయితీ లో ప్రజా పాలన పథకాలు ప్రారంభోత్సవం



**- లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేత.**
**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: జనవరి 26 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లంక మల్లారం గ్రామ పంచాయితీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పాలన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డ్స్, ఇందిరమ్మ ఇల్లు,లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు పథకాలకు శ్రీకారం

బోనకల్,జనవరి 26. నిజం చెపుతా%శీ%: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు ఆత్మీయ భరోసా పథకాలు వంద శాతం అమలులో భాగంగా మోడల్ విలేజ్ గా ఎంపికైన గార్లపాడులో ఆదివారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభ పండుగ వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.మండల ప్రత్యేక అధికారి కధారి విజయభాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తాహాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ ఎంపీడీవో రూరావత్ రమాదేవి,ఎంపిఓ వివి సుబ్రమణ్య శాస్త్రి,ఆర్ఐ గూగులోత్ లక్ష్మణ్,ఏపీవో కృష్ణకుమారి లు పాల్గొని లబ్ధిదారులకు అర్హత పత్రాలు అందించారు.గ్రామంలో 22 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు,16 మందికి నూతన రేషన్ కార్డులు,27 మందికి ఆత్మీయ భరోసా,రైతు భరోసా 633 మందికి మంజూరైన పత్రాలను అధికారులు అందించడం జరిగినది.అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి మార్చి వరకు పథకాలు పంపిణీ నిరంతరం ఉంటుందని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు తెలియజేశారు. పథకాలు అందుకున్న లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని,పేదల సంక్షేమం



కోరే కాంగ్రెస్ ప్రభుత్వం చల్లగా ఉండాలని దీవించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.రేవంత్ రెడ్డి,భట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకంగార్లపాడు గ్రామాన్ని మోడల్ విలేజ్ గా ఎంపిక చేసి నాలుగు పథకాల పత్రాల ను గ్రామ ప్రజలకు అందించారు, పథకాలు అందుకున్న లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, రాష్ట్ర ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి విద్యుత్ శాఖ, ఆర్థిక శాఖ మంత్రి, బట్టి విక్రమార్క చిత్రపటాలకు, పిసిసి నెంబర్ పైడిపల్లి కిషోర్ కుమార్ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, గ్రామ శాఖ అధ్యక్షులు సత్యనారాయణతో కలిసి గ్రామంలో టపాసులు కాలుస్తూ పాలాభిషేకం చేశారు, ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# ఉత్తమ అభివృద్ధి మండల అధికారిగా కలెక్టర్ చేతులు మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న కరుణాకర్ రెడ్డి



జనవరి 26(నిజం చెపుతాం న్యూస్): వైరా ప్రతినిదివైరా నియోజకవర్గ పరిధిలోని జూలురుడు మండలంఉత్తమ మండల అభివృద్ధి అధికారిగా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న జూలూరుపాడు మండల ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి కి మండల సహా ఉద్యోగస్తులందరూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# కలెక్టర్ ఎస్పీ ల చేతుల మీదుగా ఉత్తమ సేవా పథకం అందుకున్న హెడ్ కానిస్టేబుల్ దయానంద్



జనవరి 26: నిజం చెపుతాం వైరా ప్రతినిధివైరా నియోజకవర్గ పరిధిలోని సులూరుపాడు మండలంగణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కేంద్రంలో జరిగిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐఏఎస్ జిల్లాఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పథకం అందుకుంటున్న జూలూరుపాడు పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న దయానంద్

# అనంతారం గ్రామం లో ప్రజా పాలనలో పండుగ వాతావరణం లో నాలుగు ప్రభుత్వ పథకాలు ప్రారంభోత్సవం

లబ్ధిదారులకు మంజూరు పత్రాలు వైరా శాసనసభ్యులు చేతులు మీదుగా అందజేతజనవరి 26 (నిజం చెపుతాం) వైరా నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడు మండలం లోని అనంతరం గ్రామాన్ని సెలెక్ట్ చేసి ఆ గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి రైతు భరోసా,రైతు ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డ్స్,ఇందిరమ్మ ఇల్లు,లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసిన వైరా నియోజకవర్గ శాసనసభ్యులు రాందాస్ నాయక్ ఈ యొక్క కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ పార్టీ మండల



నాయకులు,మహిళ నాయకులు,కార్యకర్తలు తదితరులు సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**- డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, తాసిల్దార్ దయానంద్**



తుంగతుర్తి జనవరి 26 నిజం చెపుతాంప్రజా పాలనలో భాగంగా పేదలను గుర్తించి సంక్షేమ పథకాలు పంపిణీ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు స్థానిక తహసిల్దార్ దయానంద అన్నారు. ఆదివారం మండల పరిధిలోని సింగారం తండాలో ప్రజా పాలనలో భాగంగా నాలుగు సంక్షేమ పథకాలు ప్రారంభించి మాట్లాడారు. సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియని పథకాలు రానివారు అధైర్య పడవద్దు అని అధికారులు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మళ్లీ తిరిగి పథకాలు మొదట ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని ప్రజలకు వినిపించారు. దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. సింగారం తండా ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 26 రేషన్ కార్డుల 30 ఇందిరమ్మ ఇల్లు 47 రైతు భరోసా 218 నమోదు కావడంతో లబ్ధిదారులకు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాపాలన ప్రత్యేక అధికారి నాగులు నాయక్ మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న ఎంపీడీవో శేష్ కుమార్ ఏపీవో కృష్ణ వెంకన్న కార్యదర్శి నర్సింగ్ గౌడ్ శంకర్ నాయక్ శ్రీను నాయక్ కర్ణాకర్ కలకోట్ల మల్లేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించినప్పుడే గుర్తింపు. బహుమతి ప్రధానం...



**- డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు**

తుంగతుర్తి జనవరి 26 నిజం చెపుతాంప్రభుత్వ పాఠశాల విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించడంపై గుర్తింపు లభిస్తుందని డిసిసిబి డైరెక్టర్ పి ఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు కీర్తిశేషులు పకీర్ జ్ఞాపకార్థం, కీర్తిశేషులు ఓరుగంటి సత్యనారాయణ జ్ఞాపకార్థం, బండ రామారం రేగటి భాస్కర్ సహకారంతో విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం తోనే నేడు భారతదేశంలోని ప్రజలు రాజ్యాంగ ఫలాలు అనుభవిస్తున్నారని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి అప్పుడే తల్లిదండ్రులకు పాఠశాల గుర్తింపు లభిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, గుజ్జ భాస్కర్, రవికుమార్, కృష్ణవేణి, మల్లెపాక సాయిబాబా, ఓరిగంటి సుభాష్, ఓరుగంటి శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పుస్తకాలు , ఆల్ ఇన్ వన్ లు , పరీక్షా సామాగ్రి పంపిణీ చేసిన బెజవాడ శ్రవణ్







కోదాడ రూరల్ న్యూస్ జనవరి 26( నిజం చెపుతాం ) కోదాడ అంబేద్కర్ కాలనీ లో గల జిల్లా పరిషత్ హై స్కూల్ నందు కోదాడ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు బెజవాడ శ్రవణ్ మరియు ఎల్ఐసి రీజినల్ మేనేజర్ రణపంగు ప్రవీణ్ కుమార్ గారు, అడ్వకేట నవీన్ గారు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా బెజవాడ శ్రవణ్ గారు మాట్లాడుతూ. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన కృషి వల్లనే ఈరోజు భారతీయులందరూ సుఖంగా సంతోషంగా జీవిస్తున్నారు దానికి కారణం బిఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగమే కారణమని కొనియాడుతూ, స్థానిక అంబేద్కర్ కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని నిరు పేద విద్యార్థులు అందరూ బాగా చదివి ర్యాంకులు సాధించి సమాజంలో గుర్తింపును పొందాలనే ఉద్దేశం తోటి వారందరికీ ఆల్ ఇన్ వన్ పుస్తకాలు మరియు పరీక్షలకు సంబంధించిన ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు , స్కేల్లు , పెన్సిళ్లు రబ్బర్లు , సామాగ్రిని మొత్తం విద్యార్థులందరికీ అందించి ప్రోత్సహించడం జరిగింది.కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణారావు గారు మరియు పాఠశాల యొక్క అధ్యాపకులు, విద్యార్థులు అంబేద్కర్ కాలనీ ప్రజలు , బెజవాడ శ్రవణ్ గారిని మరియు రణపంగా ప్రవీణ్ గారిని శాలువాతో బొకేలతో సత్కరించడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోఘనంగా 76.వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



హుజూర్ నగర్ జనవరి 26 నిజం చెపుతాం న్యూస్జెండా ఆవిష్కరణ చేసిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరుమల్లికార్జున్జెండా ఆవిష్కరణ,కార్యక్రమంలో పాల్గొని మహనీయుల చిత్రపటాలకు నివాళు లర్పిస్తున్న టీపీసీసీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ ఎండి.అజీజ్ పాష పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలోపాల్గొన టీపీసీసీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ ఎండి అజీజ్ పాషాలిఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి నేటితో 76 ఏళ్లు అవుతున్న సందర్భంగా దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు రాజ్యాంగం ద్వారా సంపూర్ణ స్వేచ్ఛ, సమానత్వం,లౌకికతత్వం, న్యాయాన్ని పూర్తి స్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగిందని పేర్కొన్నారుఈ కార్యక్రమం లోకాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు అరుణ్ కుమార్ దేశ్ముఖ, నర్సింగ్ వెంకటేశ్వర్లు,రాజా,బొడ్డు గోవిందరావు,సత్యనారాయణ,లచ్చి మల్ల నాగేశ్వరరావు, కాశయ్య, శీను తదితరులు పాల్గొన్నారు

## కాపురాక్స్ కేలండర్ ఆవిష్కరణ



హుజూర్ నగర్ జనవరి 26 నిజం చెపుతాం న్యూస్ కాపురాక్స్ క్యాలెండర్ ఆవిష్కరణ వ కార్యక్రమం తెలంగాణలోని సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ పట్టణంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం కాపు రాక్స్ అడ్మిన్ చల్లాశ్రీనివాస రావు కాపు రాక్స్ క్యాలెండర్లు స్టిక్కర్స్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా హుజూర్నగర్ పట్టణ మున్నూరు కాపు సంఘం పక్షాన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ధూళిపాల శ్రీనివాసరావు రాయల వెంకటేశ్వర్లు యూత్ నాయకులు కొట్టు శేఖర్, ఏపూరి సందీప్, బండి నాగేశ్వరరావు, కొట్టు వెంకటేశ్వర్లు, కొట్టు మోహన్రావు, కొట్టు రమేష్ కొట్టు విద్యాసాగర్, కొట్టు కృష్ణ, కొట్టు రాము, కొట్టు సాయి, కొట్టు చరణ్, చలువాది కరుణాకర్, అనంత రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రిపబ్లిక్ డే దినోత్సవ వేడుకలు...

### - తాసిల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేసిన తాసిల్దార్ సైదులు గౌడ్.





నేరేడుచర్ల జనవరి, 26 ( నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల పట్టణ పరిధిలో వివిధ శాఖల కార్యాలయాల్లో రిపబ్లిక్ డే దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించిన ప్రభుత్వ అధికారులు. పోలీస్ స్టేషన్ జాతీయ జెండా ఎగరవేసిన ఎస్సై రవీంద్రనాయక్ ,తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సైదులు గౌడ్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సామ సుందర్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కార్యదర్శి సన్నీ, మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో వ్యవసాయ అధికారి జావిద్ ,ప్రభుత్వ పాఠశాలలో బట్టు మధు ,విద్యుత్ శాఖ కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారి పందిరి శ్రీనివాస్, సహకార సంఘం ఆఫీసులో వైస్ చైర్మన్ రామ్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ విజయలక్ష్మి నరసింహారావు వైస్ చైర్మన్ సురేష్ రెడ్డి డైరెక్టర్లు మచ్చ శ్రీనివాస్ తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ మౌనిక రెడ్డి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ నరసయ్య, సినియర్ అసిస్టెంట్ చంద్రావతి జూనియర్ అసిస్టెంట్ అబ్బాస్ వీఆర్ఏలు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు సుభండెంట్ సిబ్బంది పాల్గొన్నారు వ్యవసాయ కార్యాలయంలో ఏఈవోలు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాల ప్రభుత్వ ఉపాధ్యాయులు , ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సీఈవో శ్రీనివాస్ రామచంద్రారెడ్డి సిబ్బంది వెంకటరెడ్డి మధు వైస్ చైర్మన్ రామ్ రెడ్డి సహకార సంఘం డైరెక్టర్లు పోరెడ్డి పద్మా రాంరెడ్డి దేవులపల్లి శంకరాచారి నూకల వెంకట్ తాళ్ల రామకృష్ణారెడ్డి కట్ట సత్యనారాయణ రెడ్డి వేముల జయమ్మ ఫ్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం నూతన అధ్యక్షుడిగా కోట రామస్వామి ఎన్నిక పట్ల హర్షం...



తుంగతుర్తి జనవరి 26 నిజం చెపుతాం తుంగతుర్తి మండల కేంద్రంలోని పద్మశాలి సంఘం భవన్ లో మండల పద్మశాలి సంఘం నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కోట రామస్వామి, ఉపాధ్యక్షుడిగా యనగందుల గిరి, కార్యదర్శిగా పెండెం వెంకటేశ్వర్లు, కోశాధికారిగా వేముల రాంగోపాల్, కార్యవర్గ సభ్యులుగా ఆడెపు అంజయ్య, రచ్చ చంద్రమౌళి, పెండెం సత్యనారాయణ, బేతు వెంకటేశ్వర్లు, కోట ఎల్లయ్యలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ఉపాధ్యక్షులు మాట్లాడుతూ కమిటీ సభ్యులందరితో కలిసి పద్మశాలి సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని, సేవా కార్యక్రమాలు పెద్దల సలహా మేరకు ముందుకు తీసుకెళ్తామన్నారు. తమ ఎన్నికకు సహకరించిన పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు, మాజీ కమిటీ సభ్యులకు, పద్మశాలి సంఘం కులస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు ఎనగందుల శ్రీనివాస్, పెండెం మధుసూదన్, గూడూరి శ్రీనివాస్, శశిధర్, పెండెం గణేష్, మేక సుధాకర్, మధు, ఉమేష్, పోల్లు సోమయ్య, రమేష్, సాంబశివ, రఘు, గోపి, అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మున్సిపల్ చైర్మన్ ప్రకాష్ చైర్మన్ సరిత కౌన్సిలర్లకు సన్మానం

### - మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి.




నేరేడుచర్ల జనవరి 26 ( నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ పాలకవర్గం పదవీకాలం ముగిస్తున్నట్టు మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కి ఘనంగా సన్మానం చేసిన మున్సిపల్ సిబ్బంది తేది: 26.01.2025 నాడు వ కౌన్సిల్ సభ్యుల పదవీ కాలం నేటితో ముగియటంతో చైర్మన్, వైస్ చైర్మన్ కౌన్సిలర్ నుసన్మానించి మొమెంటో లు కమిషనర్ అశోక్ రెడ్డి చేతుల మీదుగా అందించటం జరిగినది.చైర్మన్ శ్రీ బచ్చులకూరి ప్రకాష్ వైస్ చైర్మన్ శ్రీమతి అలక సరిత , 1వ వార్డు కౌన్సిలర్ కొణతం వెంకట్ రెడ్డి 2వ వార్డు కౌన్సిలర్ శ్రీ రణపంగ నాగయ్య 3వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి షేక్ షెహనాజ్ , 4వ వార్డు కౌన్సిలర్ షేక్ బాషా గ6వ వార్డు కౌన్సిలర్ తాళ్ళూరి సాయిరాం , 9వ వార్డు కౌన్సిలర్ బాణోతు లలిత 10వ వార్డు కౌన్సిలర్ నూకల సుగుణ 12వ వార్డు కౌన్సిలర్ బైరెడ్డి జితేందర్ రెడ్డి 14వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి వేమూరి నాగవేణి , కార్యాలయ అధికారులు, ప్రజా ప్రతినిధులు, వార్డు అధికారులు, మెప్మా సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది, ప్రజలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

## గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 26 (నిజం చెబుతాం)ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు రామంతపూర్ డివిజన్ లోని పలు కాలనీలలో పాల్గొని జండా ఆవిష్కరణ చేసిన రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు, ఈ సందర్భంగా ఎందరో మహానుభావుల కృషి ఫలితంగా మనకు స్వతంత్రం సిద్ధించిన సందర్భంగా ఉప్పల్ మాజీ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో శ్రీవాణి మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా డివిజన్ అభివృద్ధికై పలు అభివృద్ధి పనులు చేయిస్తూ ప్రజలకు అండగా ఉంటూ కాలనీలలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కాకుండా తక్షణ చర్యలు చేపడుతూ కార్యక్రమాలు నిర్వహిస్తుండడం నాకు గర్వంగా ఉందని రామంతపూర్ డివిజన్లో ఇంకా మిగిలి ఉన్న పనులను త్వరలో పూర్తి చేయించడం జరుగుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో బండారు వెంకట్రావు, సంకూరి కుమారస్వామి, ఉలుగొండ నారాయణదాసు, జగన్ యాదవ్, రేవు నరసింహ కురుమ, వంగాల సంతోష్ గుప్తా, కొండ కృష్ణమూర్తి, ఉప్పీ యాదవ్, వేముల తిరుపతయ్య, తమ్మలి రవి, పలుగుల అంజయ్య, పటేల్, మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కంద కట్ల దయానంద రెడ్డి, అల్లాడి నిరంజన్ గౌడ్, పడిగం నాగేష్, దర్శనాల సుధాకర్, పెంటం శైలేందర్, మరియు డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది,

## మున్సిపాలిటీ కార్యాలయంలోఘనంగా రిపబ్లిక్ డే దినోత్సవ వేడుకలు

### - పతాఅవిష్కరణ చేసిన మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి.



నేరేడుచర్ల జనవరి ,26 ( నిజం చెపుతాం న్యూస్):తేది: 26.01.2025 నాడు గణతంత్ర దినోత్సవమును పురస్కరించుకొని పురపాలక సంఘ కార్యాలయం నందు కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి చేతుల మీదుగా పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించటం జరిగినది. కార్యక్రమం నందు చైర్మన్ బచ్చులకూరి ప్రకాష్ , వైస్ చైర్మన్ శ్రీమతి అలక సరిత , 1వ వార్డు కౌన్సిలర్ కొణతం వెంకట్ రెడ్డి , 2వ వార్డు కౌన్సిలర్ శ్రీ రణపంగ నాగయ్య 3వ వార్డు కౌన్సిలర్ షేక్ షెహనాజ్ 4వ వార్డు కౌన్సిలర్ షేక్ బాషా 6వ వార్డు కౌన్సిలర్ తాళ్ళూరి సాయిరాం 9వ వార్డు కౌన్సిలర్ బాణోతు లలిత ,10వ వార్డు కౌన్సిలర్ నూకల సుగుణ ,12వ వార్డు కౌన్సిలర్ బైరెడ్డి జితేందర్ రెడ్డి ,14వ వార్డు కౌన్సిలర్ వేమూరి నాగవేణి , కార్యాలయ అధికారులు, ప్రజా ప్రతినిధులు, వార్డు అధికారులు, మెప్మా సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది, ప్రజలు హాజరయ్యారు.

## హబ్సిగూడ డివిజన్లోని పలు కాలనీల గణతంత్ర దినోత్సవంలో పాల్గొన్న ఆకారపు అరుణ్ పటేల్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 26 (నిజం చెబుతాం)76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా హబ్సిగూడ డివిజన్ లోని పలు కాలనీలో జాతీయ పతాక ఆవిష్కరణ కు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఆదివారం హబ్సిగూడ డివిజన్ లో వెంకట్ రెడ్డి నగర్ లో సురేష్, నవరన్ గూడా లో పాషా, రామ్ రెడ్డి నగర్ లో నాగచారి బృందం పిలుపుమేరకు జెండా ఆవిష్కరణ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఆకారపు అరుణ్ పటేల్ హాజరయ్యారు. అదేవిధంగా ఆకారపు అరుణ్ పటేల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. గణతంత్ర దినోత్సవం కేవలం వేడుకలకు మాత్రమే కాదు మన రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలను గుర్తుచేస్తుంది. ఈ రోజున భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు. ప్రతి పౌరుడికి ప్రాథమిక హక్కులతో సాధికారత కల్పిస్తుంది. ఇది మనమందరం గర్వించాల్సిన, గౌరవించవలసిన రోజు అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీలు ప్రతి ఒక్క నిరుపేదలకి ప్రతి గ్రామంలో అందిస్తామని చెప్పడం జరిగింది దానికి ముందుండి మా కార్యకర్తలు పని చేయాలి అని చెప్పడం జెరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళ నాయకులు కాలనీవాసులు పాల్గొన్నారు.



## ఉప్పల్ మినీ శిల్పారామం లో గణతంత్ర దినోత్సవ వేడుకలు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 26 (నిజం చెబుతాం)ఉప్పల్ మినీ శిల్పారామం లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాట్యం డాన్స్ అకాడమీ శ్రీమతి డి విజయ లక్ష్మి శిష్య బృందం బ్రహ్మాంజలి, ముధకారకర , వినాయక కౌతం, తాండవ నృత్యకారి, భక్త రామదాసు కీర్తన మొదలైన అంశాలను డియన్షి, యాషిత, అమూల్య, జోష్నా, భవ్య శ్రీ, లాస్య హంవీక మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పాల్గొన్నా వై యస్ ఆర్




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 26( నిజం చెబుతాం )ఘట్కేసర్ గోల్డెన్ కంట్రి కాలనీలో బిజెపి ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి తోఫీర్జాదిగూడ మేడిపల్లి శ్రద్ధా పాఠశాలలో ఫీర్జాదిగూడ బిజెపి అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి కలిసి కొర్రెముల బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలోనిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జెండా ఆవిష్కరణ చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన స్వాతంత్ర్యం తరువాత బ్రిటీష్ పాలకుల చట్టాలను చెరిపివేసి భారత ప్రజలకు సంపూర్ణ పాలలను అందించేందుకు సొంత రాజ్యాంగం రూపొందించి అమలు చేసుకోవడం ప్రారంభించి 75 వసంతాలలో దేశంలోని పౌరులందరికీ సమాన అవకాశాలు,హక్కులు బాధ్యతలతో పాటు ఎప్పటికప్పుడు నూతన చట్టాల ద్వారా దేశం సమగ్ర అభివృద్ధిలో ముందుకు సాగుతుంది అని పేర్కొన్నారు

## క్యాలెండర్ ఆవిష్కరణ కార్యాక్రమం లో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు గంథం నాగేశ్వరావు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 26 (నిజం చెబుతాం) రామాంతపూర్ డివిజన్ ఆదివారం గ్రేటర్ ప్రైవేట్ ఎలక్ట్రికల్ యూనియన్ ఆధ్వర్యంలో రామంతపూర్ గొఖలే నగర్ నేహ్రూనగర్ ముదిరాజ్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది, ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గంథం నాగేశ్వరావు చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ జరిగిందిఈ కార్యక్రమం లో గ్రేటర్ అధ్యక్షులు కొండ బాల్ రెడ్డీ, మాట్లాడుతూ గ్రేటర్ ఆధ్వర్యంలో ప్రతి ఏరియా ప్రెసిడెంట్ జనరల్ సెక్రెటరీలకు పది లక్షల ఇన్సూరెన్స్ చేయబడుతుందని మాట ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి గ్రేటర్ కమిటీ సభ్యులు రామంతపూర్ గౌరవ సలహాదారులు కొండ సుధాకర్ రెడ్డి ఆదినారాయణ నాచారం దామోదర్ రామంతపూర్ ప్రెసిడెంట్ గణేష్ గౌడ్, దేవేందర్, రవీందర్ సింగ్, వెంకటేశ్వర్లు, మాలాద్రి, శ్రీశైలం, రమేష్, అశోక్, కృష్ణ, యాదగిరి చారి, భాష, అన్వర్ భాష, మిగతా ఎలక్ట్రిషన్ సభ్యులు పాల్గొన్నారు,

## అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం తుంగతుర్తి రవి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 26 (నిజం చెబుతాం)సందర్భంగా ఘనతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి గణేష్ నగర్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రవి అంబేద్కర్ సేవలను కొనియాడుతూ, దేశానికి రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ గారు భారత ప్రజాస్వామ్యానికి వెలకట్టలేని పునాదిని వేశారు అని తెలిపారు.అంబేద్కర్ జీవితయానం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి అని, ఆయన చూపించిన సమానత్వం, న్యాయం, స్వేచ్ఛా విలువల మార్గంలో మనమందరం నడవాలని తుంగతుర్తి రవి పిలుపునిచ్చారు. వివక్షల్ని దూరంచేసి సమాజంలో అందరూ సమాన హక్కులు పొందేలా అంబేద్కర్ చేసిన కృషి అపారమని, ఈయన ఆశయాలు నేటి తరాలకు మార్గదర్శకం కావాలన్నారు.ఆయన ఆశయాలను అనుసరించి ప్రతిఒక్కరూ సమాజంలో సమానత్వం, సామరస్యం పెంపొందించేందుకు కృషి చేయాలని, అది అంబేద్కర్ కి నిజమైన గౌరవం చూపినట్లవుతుందని రవి అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమం లో వంగూరి పరమేష్,నీలారపు ఐలయ్య, బాలనర్సింహా, శ్రీనివాస్ గౌడ్, శంకర్ గౌడ్, సతీష్, శ్రీకాంత్, నరేశ్ తదితర కాలనీ వాసులు పాల్గొన్నారు.

# 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు...



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ గణపతి 26 (నిజం చెబుతాం)ఉప్పల్ ప్రెస్ క్లబ్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి జెండా ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా హాజరైన ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసరావు, సిఐ లక్ష్మీ మాధవి, ఉప్పల్ ఎస్సై చిరంజీవి, శివకుమార్, రఘ, ఉప్పల్ జర్నలిస్టు మిత్రులు పాల్గొన్నారు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ చందపతి 26 (నిజం** చెబుతాం)గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఉప్పల్ మునిసిపల్ ఆఫీస్, మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ ,కాప్రా మున్సిపల్ ఆఫీస్ ,ఏ ఎస్ రావు డివిజన్ పరిధిలోని జై జవాన్ కాలనీ లోని గణతంత్ర దినోత్సవం వేడుకలతో పాల్గొని జండా అవిష్కరణ చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి,ఈ కార్యక్రమం లో డీసీలు జగన్ , ఆంజనేయులు అధికారులు కార్పొరేట్లు , గీత ప్రవీణ్ ముదిరాజ్, దేవేందర్ రెడ్డి, శిరీష సోమ శేఖర్ రెడ్డి , ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు , పావని రెడ్డి, అంజయ్య డివిజన్ ప్రెసిడెంట్స్,ప్రధాన కార్యదర్శి లు బిఆర్ ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గోన్నారు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్** జనవరి 26( నిజం చెబుతాం)76వ గణతంత్ర దినోత్సవ వేడుకల లో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోగల "అమ్మ ఒడి" అనాధ ఆశ్రమంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసారు .ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ మానవసేవే, మాధవసేవ అని దృఢంగా నమ్మి ఎంతోమంది అనాధ పిల్లలకు ఆశ్రయం కల్పిస్తు అండగా నిలబడుతున్న అమ్మ ఒడి అనాధాశ్రమం నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో వంగూరి పరమేష్,




సురేందర్,మహేష్, శ్రీకాంత్, నరేష్,శ్రీనివాస్, జగన్ తదితర కాంగ్రెస్ నాయకులు,అమ్మ ఒడి అనాధాశ్రమం నిర్వాహకులు మోహన్, తదితరులు పాల్గొన్నారు.




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 26 (నిజం చెబుతాం)**భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ లో ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ గారు జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ఎస్ ప్రత్యూష, ఎల్ అనిల్ లకు విద్యా ప్రతిభ పురస్కారం, ఎండి మోషిన్ కి, బి సాయికుమార్ కి క్రీడా పురస్కారాలు, సిహెచ్ యమునకి, కె.ప్రియదర్శిని కి విద్యార్థి సేవా పురస్కారం, ఈ సందర్భంగా జరిగిన వివిధ పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. రాజనీతిశాస్త్ర అధ్యాపకులు పి.విజయ్ కుమార్ జూనియర్ అసిస్టెంట్ కె. అరుణలకు ఉత్తమ సిబ్బందిగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు. కళాశాల విద్యార్థినీ విద్యార్థులు, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు అధిక సంఖ్యలో



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 26 (నిజం చెబుతాం)**ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఉప్పల్ సర్వే ఆఫ్ ఇండియా, ఇందిరా గాంధీ విగ్రహం వద్ద జండా ఆవిష్కరణ వేడుకలకు ముఖ్య అతిథిగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి విచ్చేసి జాతీయ జెండాను ఎగురవేశారు.



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల జనవరి 26 (నిజం చెబుతాం)**76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ డివిజన్లోని జిల్లాప్రజా పరిషత్ పాఠశాల హబ్సిగూడ శ్రీనివాసపురం కమ్యూనిటీ హాల్ శ్రీ సాయి అపార్ట్మెంట్స్ రాంరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వెంకట్ రెడ్డి నగర్ గోఖలే నగర్ తదితర ప్రాంతాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 26 ( నిజం చెబుతాం)**భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా చిల్కానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు పిట్టల నరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి చిల్కానగర్ డివిజన్ లోని చిల్కానగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆయన చేతులమీదుగా ఘనంగా ఆవిష్కరించారు

**– కుల మతాలకు అతీతంగా జరుపుకునే జాతీయ పండుగ గణతంత్ర దినోత్సవం ఎమ్మెల్యే బండారి కార్పొరేటర్ బన్నాల**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 26( నిజం చెబుతాం)**స్వతంత్ర భారతదేశ 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉప్పల్ శాసనసభ్యులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు ఆవిష్కరించిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ చిల్కానగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి తన వార్డు కార్యాలయంలో, చిలుక నగర్

# సామాజిక సేవలో చంద్రశేఖర్ ఆచార్యకు పురస్కారం

సంగా రెడ్డి నారాయణ ఖేడ్ ప్రతి నిధి జనవరి 26(నిజం చెపుతాం )నారాయణఖేడ్ ప్రాంతంలో గత 15 సంవత్సరాలుగా అనేక సామాజిక సేవ కార్యక్రమాలలో పాల్గొంటూ 60 సార్లు పైగా రక్తదానం చేసి అనేక రక్తదాన శిబిరాలు నిర్వహించి వేలాది మందితో రక్తదానం చేయించిన హిందీ భాష ఉపాధ్యాయులు చంద్రశేఖర్ ఆచార్యకు గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నారాయణఖేడ్ తహసిల్దార్ గ్రౌండ్లో నిర్వహించిన సంబరాలలో ఉత్తమ సామాజిక సేవ అవార్డును జహిరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్, శాసనసభ్యులు పట్లోల సంజీవరెడ్డి కరకములచే బహుమతి ప్రధానం చేశారు . గత 15 సంవత్సరాలుగా వివిధ స్వచ్ఛంద సంస్థలు యూత్ ఫర్ సేవ %డ% సేవోద్గం ఫౌండేషన్, డిగ్నిటీ డ్రైవ్ తదితర సంస్థల సహకారంతో స్కూల్ బ్యాగ్స్ నోట్ బుక్స్, జామెంట్రీ బాక్స్, వాటర్ బాటిల్ ఇంగ్లీష్ డిక్షనరీలు ఇప్పించారు. ఎవ్వరూ లేని అనాథ చిన్నారి పూజారి అలేఖ్యకు కల్వేరు లో 2 లక్షల రూపాయలతో శ్రీలక్ష్మి నిలయం నిర్మాణం చేయించి 200 లకు పైగా అనాథ కుటుంబాలకు నెలకు సరిపడే నిత్యావసర వస్తువులను ఇప్పించారు. అదేవిదంగా 10 ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్స్ ను అందజేశారు. వికలాంగుల విద్యార్థులకు 20 వీల్ చైర్స్ ఇప్పించారు. నారాయణ ఖేడ్ ప్రభుత్వ వైద్యశాలలో గతంలో ప్రతి ఆదివారం చొప్పున 50 వారాలు అల్పాహారంను అందజేశారు.లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణ ఖేడ్ అధ్యక్షునిగా 2018 ఒక్క సంవత్సరంలో 650 పైగా సామాజిక సేవలతో ఉత్తమ లైన్స్ క్లబ్ అవార్డును అందుకున్నారు. 50 పైగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి 500 మందికి బోధన్ లయన్స్ వైద్యాశాలలో ఉచిత కంటి క్యాట్రాగ్ ఆపరేషన్లు చేయించారు. పర్యావరణ పరిరక్షణ కోసం చెట్ల పెంపకం మరియు విత్తన బంతులు ( సీడ్ బాల్స్ )చేయించి అడువులలో వేయించారు. 2011 నుండి ర్యాకల్ పాఠశాలలో పనిచేస్తూ వాటర్ ఫిల్టర్ ..



క్రీడా సామగ్రి నోట్ బుక్స్ బ్యాగ్ ల వితరణ తో పాటు పేయింటిగ్ వేయించారు.. ఈ రకమైన సామాజిక సేవలు చేసిన చంద్రశేఖర్ ఆచార్యులను డివిజన్ స్థాయి ఉత్తమ సామాజిక సేవ పురస్కారం అందజేయడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు

## పద్మశాలి సంఘం బైక్ ర్యాలీ జెండా ఓపి ప్రారంభించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఎదవ 26 (నిజం చెబుతాం)ఉప్పల్, చిల్కనగర్,బీరప్పగడ్డ పద్మశాలి కుల బంధువుల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 1 తేదిన జరిగే మార్కండేయ జయంతి ఉత్సవాలు జయప్రదం చేయాలని గణతంత్ర దినోత్సవన్ని పురస్కరించుకొని ప్రతి కుల బంధువులకు మన బలాన్ని బలగాన్ని పరిచయం చేస్తూ ఉప్పల్ రామాలయం నుండి చిల్కనగర్ మార్కండేయ దేవాలయం వరకు గడప గడపకు చైతన్య యాత్ర నిర్వహించినముఈ చైతన్య యాత్రను ఉప్పల్ కార్పొరేటర్ మందముళ్ళ రజిత పరమేశ్వర్ రెడ్డి జండా ఊపి ప్రారంభించారుఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పాశికంటి నాగరాజు, సామల కృష్ణ,యెన్నంరాజేందర్, సామల నాగరాజు,సకినాల ప్రసాద్,బెజ్జం శ్రీనివాస్, బాలచందర్,రేణుకా, చంద్రిక,కదువేరు మహేందర్,ఏడేల్లి నరేష్,గుళ్లపాలి నాగరాజు, లోకానాదం,మల్లేష్ ,చంద్రం, కాంగ్రెస్ నాయకులు సల్ల ప్రభాకరరెడ్డి,

## నియోజకవర్గ ఉత్తమ పశువైద్యాదికారిగా పురస్కారం అందుకున్న డాక్టర్ నేతాజీ

సంగారెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిధి జనవరి 26 (నిజం చెపుతాం) నారాయణ ఖేడ్ నియోజకవర్గం 76 వ ఘణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నారాయణ ఖేడ్ లో నిర్వహించిన వేడుకలలో భాగంగా మండల పశువైద్యాదికారి డాక్టర్ నేతాజీ కి వారు చేస్తున్న విధి నిర్వహణ పట్ల జాహిరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్. నారాయణ ఖేడ్ శాసనసభ్యులు సంజీవ రెడ్డి గారి చేతుల మీదుగా ఉత్తమ పురస్కారం అందుకున్నారు.. ఈ సందర్భంగా వారిని నియోజకవర్గ పశు వైద్యులు సిబ్బంది..గోపాల మిత్రలు అభినందనలు తెలిపారు. డా నేతాజీ మాట్లాడుతు ఈ పురస్కారం నాపై మరింత బాధ్యత పెంచిందని అన్నారు



## ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి ఆధ్వర్యంలో 76 వ గణతంత్ర దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు



శేర్లింగంపల్లి కొండాపూర్ డివిజన్ న్యూ హాఫీజ్ పెట్ జనవరి 26( నిజం చెపుతాం న్యూస్ ) ప్రేమ్ నగర్ న్యూ హాఫీజ్‌పెట్ సోషల్ జస్టిస్ ఫర్ వాల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కార్యాలయంలో 76 వ, గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ ప్రెసిడెంట్ మహమ్మద్ బషీరుద్దీన్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మదర్సా హబీబ్ ఉనిస ప్రధానోపాధ్యాయులు సయ్యద్ సలావుద్దీన్ వారితోపాటు వారి విద్యార్థులు,అలాగే శ్రీరామ హై స్కూల్ ఉపాధ్యాయులు అభిలాష్, యాదగిరి, వెంకటేష్, వీరేశం, జాంగిర్, శ్రీనివాస్, రమణ, మరియు విద్యార్థులు పాల్గొన్నారు,ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి లింగంపల్లి ట్రెజరర్ మహమ్మద్ గౌస్ ఉద్దీన్ మహమ్మద్ ఫహీముద్దీన్, బి గోపాల్ నాయక్, సయ్యద్ నవాద్ అలీ, షేక్ చాంద్ పాషా, సయ్యద్ ఇంతియాజ్, మహమ్మద్ మసూద్ తదితరులు భార్య సంఖ్యలో పాల్గొన్నారు

## అంబర్పేట్ లో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మరియు అంబర్పేట్ కార్పొరేటర్ విజయ్ కుమార్

అంబర్పేట్: జనవరి 26( నిజం చెపుతాం ) గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అంబర్ పెట్ డివిజన్ లోని అలీ కేఫ్ చౌరస్తా లో గల మదర్సాలో,పటేల్ బాడాలో,పటేల్ నగర్ చౌరస్తాలో అంబర్పేట్ కార్పొరేటర్ మరియు పార్టీ నాయకులతో కలిసి మువ్వన్నెల జెండాని ఎగురవేసిన లిఅంబర్ పెట్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ కాలేరు వెంకటేష్ అనంతరం అంబర్ పెట్ డివిజన్ లోని పలు బస్తీలలో,కాలనీ లలో మువ్వన్నెల జెండాని ఎగురవేసిన లిఅంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా కార్పొరేటర్ పలు బస్తీలలో ఆజాద్ నగర్,ప్రేమ్ నగర్,న్యూ ప్రేమ్ నగర్, పటేల్ నగర్,న్యూ పటేల్ నగర్,న్యూ అన్నపూర్ణ కాలనీ,నరేంద్ర నగర్,



బాపునగర్, లో మువ్వన్నెల జెండాని ఎగురవేయడం జరిగిందిఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం,సౌభ్రాతృత్వానికి చిరునామా భారతదేశం, రాజ్యాంగాన్ని రచించి అమల్లోకి తెచ్చిన రోజు ఈరోజు,ఎందరో మహనీయుల త్యాగఫలం అని తెలియజేస్తూ,రాష్ట్ర ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారుఈ కార్యక్రమంలో పలు కాలనీలలో,బస్తీలలో జెండాలని ఏర్పాటు చేసిన నిర్వాహకులు,బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి జాఫర్,పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకులు మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఆరోపణలు...

మాడ్గుల జనవరి 26(నిజం చెపుతాం):కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలు నీ కన్నీటి కథలకు కరగకుండా ఆరుసార్లు ఓడించిన నీకు జ్ఞానోదయం కాలేదని నీకంటే తర్వాత రాజకీయాలలోకి ప్రవేశించిన నాయకుడు ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి కల్వకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకుపోతుంటే పనికిమాలిన ముఖ్యమంత్రి,పనికిమాలిన ఎమ్మెల్యే అనే పదజాలం వాడడం నీ సంస్కారాన్ని తెలియజేస్తుందని మాడ్గుల మండల కాంగ్రెస్ నాయకులు సూదిని కొండల్ రెడ్డి,కాట్ల యాదయ్య గౌడ్ ఘటైన వాక్యాలు చేశారు.ఆదివారం మాడ్గులలో వారు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి మాట్లాడుతు బిజెపి రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారి గ్రీన్ ఫీల్డ్ రోడ్డుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని ఉద్దేశించి పనికిమాలిన వారిగా విమర్శలు చేయడం సరికాదని అన్నారు.ఎన్నో యేండ్ల తదుపరి దక్షిణాది నుంచి మన ప్రాంతానికి చెందిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తదుపరి పోర్తు సిటీ పేరుతో మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్న తరుణంలో చిల్లరగా కొంతమంది గిరిజనులను అడ్డం పెట్టుకొని అభివృద్ధి పనులను అడ్డుకోవడం తగదని అన్నారు.స్వాతంత్ర దినోత్సవం రోజు జెండా పండుగనే కాకుండా గ్రామాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న తరుణంలో నిరుపేదల పండుగగా నేడు ప్రజలు సంతోషంతో ఉన్నారని నీకు చేతనైతే బిజెపిలో ఉన్న పలుకుబడితో కల్వకుర్తి ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు తోడ్పాటు ఇవ్వాలి కానీ కేవలం ఆమనగల్ లోని కొన్ని గిరిజన తండాల కోసం మాట్లాడడం నీ రాజకీయ అజ్ఞానానికి నిదర్శనమని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి నీవు చిల్లర రాజకీయాలు చేస్తే తప్పుడు మాటలు మాట్లాడితే కాంగ్రకాంగ్రెస్ నాయకులు, శ్రేణులు నిన్ను నీపార్టీ శ్రేణులను క్షమించరని ఇప్పటికైనా మనసు మార్చుకొని మన ప్రాంత అభివృద్ధి కోసం తోడ్పాటు ఇవ్వాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మాడ్గుల మండల విజయ డైరీ చైర్మన్ బొజ్జ సాయి రెడ్డి,మాజీ ఎంపీపీ అన్నేపాక జంగయ్య,తాజా మాజీ ఉప సర్పంచ్ అన్నేపాక (మిద్దె) రాములు,నాయకులు సూదిని



శరత్ రెడ్డి, చందునాయక్,మసన విష్ణు నేత,ఎమ్మే శ్రీనివాస్,ఎమ్మే వెంకటయ్య,అన్నేపాక జంగయ్య,నూనె పర్వతాలు రేవంత్ మిత్రమండలి నాయకులు జింకల భాస్కర్, సూదిని గోవింద్ రెడ్డి,బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మాడ్గుల సీఐ పై తాసిల్దార్ వినయ్ సాగర్ అసంతృప్తి

మాడ్గుల జనవరి 26(నిజం చెపుతాం):ఆదివారం జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట పోలీసులు పెరేడ్ నిర్వహించాల్సి ఉండగా నిర్లక్ష్యం వహించడం పట్ల తహసిల్దార్ వినయ్ సాగర్ కు అవమానం జరిగినట్టు వాపోయారు.తాహాసిల్దార్ కార్యాలయ ఆవరణంలో గణతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా పోలీస్ శాఖకు ఆహ్వానం పంపించగా కార్యాలయం నుంచి సంతకాలు సైతం చేశారని తీరా జెండా ఆవిష్కరణ సమయంలలో గౌరవ వందనం చేయాల్సిన పోలీసులు రాకపోవడం పట్ల తాసిల్దార్ మనస్థాపానికి గురైనట్లు విశ్వనీయ సమాచారం.ఈ విషయంపై సిఐని చరవాణిలో తాసిల్దార్ మాట్లాడడానికి ప్రయత్నం చేయగా అందుబాటులోకి రానట్లు సమాచారం దీనిపై పోలీస్ ఉన్నత అధికారులకు చరవాణిలో తాహా సిల్దార్ ఫిర్యాదు చేసినట్టు విశ్వాసనీయ సమాచారం.

## ఘనంగా 76 గణతంత్ర దినోత్సవ వేడుకలో పాలుగోన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్...

శేరిలింగంపల్లి, జనవరీ 26 ( నిజం చెపుతాం ) : – జాతీయ జెండాను శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ తో కలిసి ఎగురవేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. శేరిలింగంపల్లి డివిజన్ లోగల జి హెచ్ ఏం సి జోనల్ కార్యలయంలో గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకుని ఏర్పాటుచేసిన జాతీయ జెండాను జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డితో, డిప్యూటీ కమీషనర్ ముకుంద రెడ్డితో మరియు తదితర డివిజన్ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, జిహెచ్ఎంసి సంబంధిత అధికారులు, పురప్రముఖులతో కలిసి ఆవిష్కరించి గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కార్పొరేటర్ వార్డ్ కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే గాంధీ , కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ చే జాతీయ జెండాను ఎగురవేసి మహాత్మా గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం సుదర్శన్ నగర్ కాలనీ కమిటీ హాల్, గోపినగర్, ఆదర్శ్ నగర్ రోడ్డు నం 2, ఆదర్శ్ నగర్ కమిటీ హాల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, హుడా ట్రేడ్ సెంటర్, టీం అబోడ్ అపార్ట్మెంట్, సన్ దీని గ్లోబల్ స్కూల్, జయశంకర్ సర్కిల్, ఎంపీపీఎస్ సురభి కాలనీ, ఆర్జికే అంబేద్కర్ సెంటర్, ఎంపిపిఎస్ గోపినగర్, బాపునగర్ హనుమాన్ యూత్, ఇందిరా నగర్, గచ్చిబౌలి చిన్న అంజయ్య నగర్, శ్రీరామ్ నగర్ మరియు పలు కాలనీలలో, బస్తీలలో ఆయా స్థానిక నాయకులతో, పాఠశాల హెచ్ఎం లతో, అసోసియేషన్ సభ్యులతో కలిసి రాగం నాగేందర్ యాదవ్ గారు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రజలకు 76 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదావ్, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, గౌరవ సీనియర్ మిర్యాల రాఘవ రావు, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, గద్దం రవి యాదవ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, చాంద్ పాషా, వార్డ్ మెంబర్స్ శ్రీకళ, కవిత, పర్వీన్ బేగం, స్థానిక ప్రజాప్రతినిధులు, పలువురు అధికారులు, యువ నాయకులు, బస్తీ కమిటీ



అధ్యక్షులు, బూత్ కమిటీ మెంబర్లు, మహిళా నాయకురాళ్లు, కాలనీ అసోసియేషన్ అనుబంధ సంఘ ప్రతినిధులు, శ్రేయోభిలాషులు, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వయంబూ శివాలయ అభివృద్ధి కి 35 లక్షలు మంజూరు

### మూడో వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి...



ఆలయ చైర్మన్ సూదిని మనోహర్ రెడ్డి.. మాడ్గుల జనవరి 26(నిజం చెవుతాం):మాడ్గుల మండలంలో పెద్ద మాడ్గుల గ్రామ సమీపంలోని స్వయంబూ శివాలయానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆలయ అభివృద్ధికి 35 లక్షలు మంజూరు ఐన్నట్లు దేవాలయ చైర్మన్ సూదిని మనోహర్ రెడ్డి చెప్పారు.ఆదివారం ఆలయ ఆవరణలో దేవాలయ కమిటీ సభ్యులతో మాట్లాడుతు ఫిబ్రవరి 4 నుండి స్వామి వారి మూడోవ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు అయన తెలిపారు.బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని అన్నదానం చేసే భక్తులు ఆలయ కమిటీ సభ్యుల వద్ద పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు.ఆలయ అభివృద్ధి కోసం నిధుల మంజూరుకు కృషి చేసిన దేవాలయ వ్యవస్థపాక అధ్యక్షులు సూదిని పద్మారెడ్డి, టీపీపీసీసీ కార్యదర్శి సూదిని రాంరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కళ్ళు భూపాల్ రెడ్డి,ముత్యపురెడ్డి, తిరుపతి రెడ్డి,వెంకట్ రెడ్డి, కొండల్ రెడ్డి,లక్ష్మరెడ్డి,మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య, మస్నా విష్ణు,జెల్ల రమేష్, దుబ్బక పెద్దయ్య,రేవంత్ మిత్ర మండలి అధ్యక్షుడు జింకల భాస్కర్,డాక్టర్ విజయ్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో వివిధ డివిజన్లలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలు...

శేరిలింగంపల్లి, జనవరీ 26 ( నిజం చెపుతాం ) : – శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ మాధవరెడ్డి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు మరియు నియోజకవర్గంలో లింగంపల్లి డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దొంతోజు ఇందుమతి ఆధ్వర్యంలో రామచంద్రపురం ఎస్ ఐ శశికాంత్ రెడ్డి విశిష్ట అతిథిగా పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది, హాఫీజ్పేట డివిజన్ అధ్యక్షురాలు శ్రీమతి మద్దూరి నాగలక్ష్మి ఆధ్వర్యంలో జెండా వందనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వివిధ డివిజన్ అధ్యక్షులు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు, నాయకులకు 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత రాజ్యాంగం జనవరి 26 1950 లో అమలులోకి వచ్చిందని, ప్రపంచ దేశాలకు భారత రాజ్యంగ అమ్మవంటిదని ప్రపంచ దేశాల అన్నిటికన్నా భిన్నత్వంలో ఏకత్వం ఇక్కడ కనపడుతుందని భిన్న మతాల సంస్కృతులు ఆచారాలు సంప్రదాయాలు ఉన్నపటికీ ప్రజలు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు వలన భారతీయులందరూ స్వేచ్ఛ స్వతంత్రంతో సంతోషంగా ఉన్నారని చెప్పారు. జై భారత్, జై హింద్ అంటూ నినదించారు.ఈ కార్యక్రమంలో రైతు మార్కెట్ సభ్యులు , వీరమహిళలు, జనసేన పార్టీ నాయకులు, వివిధ డివిజన్ అధ్యక్షులు మరియు వర్కింగ్ ప్రెసిడెంట్లు తదితరులు పాల్గొన్నారు .



## శేరిలింగంపల్లి 106 డివిజన్‌లో ఘనంగా 76 గణతంత్ర దినోత్సవ వేడుకలు...



శేరిలింగంపల్లి,జనవరీ 26 ( నిజం చెపుతాం ) : – శేరిలింగంపల్లి 106 డివిజన్ పరిధిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు వివిధ కాలనీలలో మరియు నగరాల్లో ఘనంగా నిర్వహించబడ్డాయి. గోపీ నగర్, నెహ్రూ నగర్, లింగంపల్లి, తారా నగర్, పాపిరెడ్డి కాలనీ, రాజు గ్రాహకల్ప , గచ్చిబౌలి, శ్రీరామ్ నగర్ వంటి ప్రాంతాల్లో గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ ఉపాధ్యక్షులు శ్రీ మారబోయిన రవి యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రధాన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం మసీద్ బండాలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలో కూడా మారబోయిన రవి యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ వేడుకలలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొని గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశానికి సేవ చేయడం ప్రతి పౌరుడి బాధ్యత అని, గణతంత్రం యొక్క అసలైన స్ఫూర్తి నేటి యువతకి అందించాల్సిన అవసరం ఉందని. ఈ సందర్భంగా రవి యాదవ్ సందేశమిచ్చారు. శేరిలింగంపల్లి 106 డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం మస్జీద్ బాండ .మారబోయిన రవి యాదవ్ (గ్రేటర్ హైదరాబాద్ %దీ=ా% యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్).

## గణతంత్ర దినోత్సవం నాడు జూబ్లీ హిల్స్లో దేశభక్తి స్ఫూర్తి ఉప్పొంగింది

జూబ్లీహిల్స్ జనవరి 26(నిజం చెపుతాం న్యూస్)జూబ్లీహిల్స్లోని రహమత్ నగర్ డివిజన్లో భారతదేశ 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఇన్చార్జ్ అజారుద్దీన్ కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేయడంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది జెండా ఎగురవేసిన తర్వాత సి ఎన్ రెడ్డి సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను త్యాగం చేసిన భారత స్వాతంత్ర్య సమరయోధులు అమరవీరులకు నివాళులు అర్పించారు. 1950లో భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజును గుర్తుచేసుకునే గణతంత్ర దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు స్థానిక నివాసితులు పాల్గొన్నారు వారు ఎంతో ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు డివిజన్ పరిధిలోని అన్ని బస్తీలలో జాతీయ జెండాను కూడా ఎగురవేశారు ఇది ఐక్యత దేశభక్తికి ప్రతీక సి ఎన్ రెడ్డి సముచితంగా ఇలా అన్నారు మనం మన దేశం ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ సమానత్వం పట్ల నిబద్ధతను జరుపుకుంటాము మన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గౌరవిద్దాం మన దేశానికి మెరుగైన భవిష్యత్తు కోసం కృషి చేస్తూనే ఉందాం.

## యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

శేరిలింగంపల్లి, జనవరీ 26 ( నిజం చెపుతాం ) : – మియాపూర్‌లో జరిగిన భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు 76వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని దేశ భక్తి పెంపొందే విధంగా ఉత్సాహభరితంగా జరిగాయి. జెండా ఎగురవేసిన సూరపనేని గోపాల కృష్ణ యలమంచి ఉదయ్ కిరణ్. మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు వృద్ధులు, విద్యార్థులు, యువజన నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వీరమల్ల వీరేందర్ గౌడ్,తాండ్ర రాంచందర్ గౌడ్,దోర్నాల రవికుమార్ గౌడ్ ,శ్రీనివాస్ ముదిరాజ్,గోపాల కృష్ణ ,పద్మిని,ప్రియదర్శిని,సరస్వతి,శంకర్,సురేష్,శ్రీరా



మ్,బాబురావు,మాధవి,కృష్ణ గౌడ్,చిరంజీవి, వీన్,బాలమురళి,బుచ్చిబాబు,నరసింహులు,శేషు,వి నోద్,నాని,తులసి.నల్లమల,రమేష్,భరత్,శరత్,కృ ష్ణ,వంశీ,ప్రవీణ్,చారి,రమేష్,జగదీష్,వినోద్,వినయ్ ం,శ్రీకాంత్,మధు,సాంబశివరావు,సదానంద్,ప్రణీత్ ,శివ,చరణ్,కిరణ్,నాగసాయి,సాయినిఖిల్,రాజేష్, రామ్,ప్రవీణ్,రాంబాబు,సత్యం,తదితరులు మియాపూర్ డివిజన్ నుండి వంద మంది పైగా పాల్గొన్నారు.